ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 8 జనవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 278 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

బతుకమ్మకుంటపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు

మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1
నియామకాలు పూర్తి

హైదరాబాద్, జనవరి 7 (అక్షరం న్యూస్) తెలంగాణ టీజీపీఎస్సీ గ్రూప్ 1 ఫలితాలు మార్చి 31లోగా విడుదలవనున్నాయి. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల జరిగిన ఓ సమావేశంలో ప్రకటించారు. మొత్తం 563 గ్రూప్ 1 ఉద్యోగాలను మార్చి నెలాఖరు నాటికి భర్తీ చేయబోతున్నట్లు సీఎం రేవంత్ వెల్లడించారు. ఇప్పటికే ఈ పోస్టులకు సంబంధించిన ప్రిలిమ్స్, మెయిన్స్ పూర్తవగా త్వరలో ఫలితాలు వెల్లడించి నియామకాలు పూర్తి చేయనున్నట్లు వివరించారు.

➢ మిగతా 2లో..

హైదరాబాద్‌తో దీటుగా
వరంగల్ అభివృద్ధి

రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 7 (అక్షరం న్యూస్) హైదరాబాద్‌కు సమానంగా వరంగల్ అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరంగల్ ప్రాముఖ్యతను సీఎం [illegible] రెడ్డి గుర్తించారన్నారు.

➢ మిగతా 2లో..

ఆ టెండర్లతో
గందరగోళం

మంత్రి కోమటిరెడ్డి షాకింగ్ కామెంట్స్

2లో..

కేటీఆర్‌కు ఈడీ మరోసారి
నోటీసులు

హైదరాబాద్, జనవరి 7 (అక్షరం న్యూస్) ఫార్ములా- ఈ కారు రేసు కేసు వ్యవహారంలో పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఈ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేటీఆర్ కు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న తమ ఎదుట విచారణకు రావాలని మంగళవారం నోటీసు ఇచ్చింది. కాగా గతంలో ఇచ్చిన నోటీసుల ప్రకారం కేటీఆర్ ఇవాళ ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ హైకోర్టులో తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ లో ఉందని తీర్పు వెలువడే వరకు విచారణకు హాజరయ్యేందుకు తనకు సమయం కావాలంటూ నిన్న ఈడీకి కేటీఆర్ ఈ-మెయిల్ ద్వారా కోరారు. కేటీఆర్ విజ్ఞప్తిపై స్పందించిన ఈడీ సానుకూలంగా స్పందించింది. రిజర్వ్ లో ఉన్న తీర్పు ఇవాళ వెలువడింది. ఈ నేపథ్యంలో విచారణ నిమిత్తం రావాలంటూ తాజాగా నోటీసులు జారీ చేసింది.ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాంతాజా పరిణామాలపై కేటీఆర్ ఎక్స్ వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నామాటలు రాసిపెట్టుకోండి. ఈ ఎదురు దెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం. ఈ అబద్దాలు నన్ను దెబ్బతీయలేవు. మీ ఆరోపణలు నన్ను తగ్గించలేవు. కుట్రలతో నా నోరు మూయించలేరు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయి

➢ మిగతా 2లో..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను
ప్రకటించిన ఈసీ

ఎన్నికల్లో అవకతవకలకు తావులేదు

ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్

2లో..

బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి
స్పందించాలి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2లో..

ఫుడ్ పాయిజన్‌తో 23మంది
బాలికలకు అస్వస్థత

-13మంది ఆస్పత్రిపాలు -ప్రాణాపయం లేదన్న వైద్యులు

2లో..

దేశంలో ఏడుకు చేరిన
హెచ్ఎంపీవీ కేసులు

న్యూఢిల్లీ, జనవరి 7: దేశంలో మరో రెండు హ్యూమన్ మెటా న్యూమో వైరస్ (హెచ్ఎంపీవీ) కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసుల సంఖ్య ఏడుకు పెరిగింది. మంగళవారం నాగ్‌పూర్‌లో ఇద్దరికి ఈ వైరస్ సోకినట్టు గుర్తించారు. ఇంతవరకు బెంగళూరులో రెండు, సేలం, అహ్మదాబాద్, చెన్నైల్లో ఒక్కొక్క కేసు వంతున నమోదయింది. బాధితులంతా మూడు నెలల నుంచి 13 ఏళ్లలోపు ఉన్న పిల్లలే. ఇది కొత్త వైరస్ ఏమీ కాదని, 2001లోనే గుర్తించారని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా చెప్పారు.

సంక్రాంతి
బంపర్ ఆఫర్

రిజర్వేషన్ చేసుకుంటే 10 శాతం రాయితీ

మార్చి నెలాఖరు నాటికి టీజీపీఎస్సీ గ్రూప్ 1 నియామకాలు పూర్తి

రాజీవ్‌గాంధీ అభయహస్తం పథకం కింద సివిల్స్ మెయిన్స్ రాతపరీక్షలో ప్రతిభ చూపి ఇంటర్వ్యూకు ఎంపికైన 20 మంది అభ్యర్థులకు జనవరి 5న ప్రజాభవన్‌లో రూ.లక్ష చొప్పున చెక్కులను అందజేశారు. సింగరేణి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ'గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను ఏదో రకంగా అడ్డుకుని కాలయాపన చేయాలని కొందరు కుట్ర చేశారన్నారు. కానీ మా ప్రభుత్వం యువత ఉపాధి అవకాశాల కోసమే ఆలోచిస్తుందని, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రూప్-1 పరీక్షల ప్రకటనను 2011లో వచ్చింది. మళ్లీ 14 ఏళ్ల తరవాత 2025లో ఈ నియామకాలు చేపట్టబోతున్నామన్నారు. అప్పట్లో గ్రూప్ 1కి సన్నద్ధమైన 21, 22 ఏళ్ల నిరుద్యోగులకు ఇప్పుడు 35 సంవత్సరాలకు చేరుకుంటారని అన్నారు. 14 ఏళ్ల పాటు వారిని త్రిశంకుస్వర్గంలో ఉంచడం కన్నా నరకం ఏమైనా ఉంటుందాని ప్రశ్నించారు. సివిల్స్ పరీక్షలకు శిక్షణ పొందే వారికి ఢిల్లీలో అవసరమైన సహకారం అందించాలని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌కు ఆదేశాలిస్తామన్నారు. అత్యధికంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లు తెలంగాణ నుంచే ఎంపికవుతున్నారని, అందుకు అనుగుణంగా తెలంగాణ పిల్లలు రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఇచ్చిన తేదీల ప్రకారం నియామకాలు చేపట్టడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.వెనుకబడిన రాష్ట్రమైన బిహార్ నుంచి ఎక్కువమంది సివిల్స్ విజేతలుగా నిలుస్తున్నారని, అలాగే తెలంగాణ నుంచి కూడా ఎంపికవ్వాలని రూ.లక్ష చొప్పున సాయం చేస్తున్నట్లు తెలిపారు. పుస్తకాలు కొనడానికి డబ్బులు లేకపోయినా కూలీగా పనిచేస్తూ ఐఆర్ఎస్‌కు ఎంపికైన బలరాం.. ప్రస్తుతం సింగరేణి సీఎండీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. సివిల్స్‌లో టాప్ ర్యాంకులు సాధించి తెలంగాణకు సేవలు అందిస్తే మంచిది. ఇతర రాష్ట్రాలకు ఎంపికైనా తెలంగాణకు సహకారం అందించాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో 55,143 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని, పదేళ్లుగా పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని వదిలించి ప్రతిశాఖలో ఉద్యోగాలను భర్తీ చేస్తున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. సివిల్స్ ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతిఒక్కరూ ఎంపికవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి చెప్పారు.

హైదరాబాద్‌తో దీటుగా వరంగల్ అభివృద్ధి

హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రేవంత్ రెడ్డి రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని పొంగులేటి గుర్తుచేశారు. మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. ఎయిర్ పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, రూ. ఆరు వేల కోట్ల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందని, భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని పొంగులేటి పేర్కొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత వరంగల్ పట్టణం వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తర్వాత హైదరాబాద్ కు సమానంగా పాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచన,

ఈ సంవత్సరం తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో అర్హులందరికీ గృహాలను నిర్మించే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యంత నిరుపేదలను పారదర్శకంగా గుర్తించి, వారికి జనవరి 31లోగా మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసాతో పాటు రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3 పథకాలను అమలు చేస్తామని తెలిపారు.

యాప్‌లో 65 లక్షల మంది వివరాలు..

రాజకీయాలకతీతంగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అపరిష్కృతంగా వదిలేసిన 1.5 లక్షల ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లకు 80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటికే 65లక్షల మంది వివరాలను యాప్‌లో నమోదు చేశామని వెల్లడించారు. టీజీఎస్ఆర్టీసీని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సంక్రాంతిలోపు రెండో విడతలో మరిన్ని ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించబోతున్నామని తెలిపారు.

ఆ టెండర్లతో గందరగోళం

హైదరాబాద్, జనవరి 7: (అక్షరం న్యూస్)

: కేసీఆర్ ప్రభుత్వం ఒక్కో పనికి ఒక్కో టెండర్ పిలిచి అంత గందరగోళం చేస్తే.. అన్నింటిని సరిదిద్దామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాన్ని రూ. 897 కోట్లతో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆల్వాల్ టిమ్స్ హాస్పిటల్‌పై రిప్యూ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... 11.53 లక్షల స్క్వేర్ ఫీట్లలో హాస్పిటల్ నిర్మాణం చేసినట్లు తెలిపారు. 90శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ధర్మశాల నిర్మాణం చేపట్టడం ఎందుకు చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. సనత్‌నగర్, ఎల్బీనగర్ టిమ్స్ నిర్మాణాల్లో ధర్మశాల ఉన్నప్పుడు ఇక్కడ ఎందుకు నిర్మించడం లేదని అధికారులను నిలదీశారు.శాఖల మధ్య సమన్వయం లేకనే ఇబ్బందులని అన్నారు. 35 డిపార్ట్‌మెంట్ సేవలు అందుబాటులోకి వస్తాయన్న అధికారులు తెలిపారు. 24 ఆపరేషన్ థియేటర్స్ ఉన్నాయని అధికారులు చెప్పారు. నిర్మాణం 70 శాతం పూర్తయినా ధర్మశాల నిర్మాణం పట్ల ఎందుకు నిర్లక్ష్యం చేశారని సీరియస్ అయ్యారు. వాస్తు పేరిట కేసీఆర్ ప్రభుత్వం మార్పులు చేర్పులు చేయడం వల్ల పనుల్లో ఆలస్యం జరిగిందని మంత్రికి నిర్మాణ సంస్థ తెలిపింది. నిర్మాణంలో శాఖల మధ్య సమన్వయం లేక పనులు ఆలస్యం అవడం బాధాకరమని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి టిమ్స్ హాస్పిటల్ నిర్మాణాలపై ప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నారని అన్నారు. వారు 2025 డిసెంబర్ నాటికి ఎట్టిపరిస్థితుల్లో సనత్‌నగర్, ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ పూర్తి చేయాలని ఆదేశించారు.

ప్రస్తుతం టిమ్స్ ఆల్వాల్ పనులు త్వరలో పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. టిమ్స్, ఎల్బీనగర్ పనులు భూమి సమస్య కారణంగా పనుల్లో జాప్యం జరిగిందని అన్నారు. వాస్తవానికి 2021 నిర్మించాలని నిర్ణయించినా.. ఇప్పటి వరకు 27 శాతానికి మించి పనులు కాలేదన్నారు. తాను మంత్రి పదవి చేపట్టాక ముఖ్యమంత్రితో చర్చించి ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నానని అన్నారు. హాస్పిటల్ భూమికి ఇబ్బందిగా మారిన భూసమస్యను పరిష్కరించానని అన్నారు. మనం నిర్మిస్తుంది హాస్పిటల్.. జాగ్రత్తగా, నాణ్యంగా, వేగంగా పనులు చేయాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులోకి తేవాలనే ఆలోచనతో ముందుకు సాగాలని నిర్మాణ సంస్థకు సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్‌తో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని అన్నారు. ఇప్పటికైనా వేగంగా పనులు చేయాలని సూచించారు. నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌లాగా.. పది మంది మెచ్చేలా హాస్పిటల్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి సూచించారు. మేజర్ ఓటీ, ఏమర్జెన్సీ, రెడీయల్ వార్డ్, ఆంకలాజీ, న్యూక్లియర్ మెడిసిన్ విభాగలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్, ఇతర మెడికల్ వార్డ్స్ నిర్మాణంలో వైద్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన ఈసీ

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు (-2025 షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఒకే విడతలో ఎన్నికలను నిర్వహించనున్నట్టు తెలిపింది. ఫలితాలు ఫిబ్రవరి 8న వెలువడుతాయని పేర్కొంది. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ ప్లీనరీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆ వివరాలను వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడుతుంది. జనవరి 17వ తేదీతో నామినేషన్ల గడువు ముగుస్తుంది. 18న నామినేషన్ల పరిశీలన ఉంటుంది, 20వ తేదీతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. ఫిబ్రవరి 5వ తేదీ బుధవారం పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.

ఢిల్లీలో 1.55 కోట్ల ఓటర్లు ఉన్నారని, వీరిలో 83.49 లక్షల పురుష ఓటర్లు, 71.74 లక్షల మహిళా ఓటర్లు ఉన్నారని, ఐదోసారి ఓటింగ్‌లో పాల్గొంటున్న వారు 2.08 లక్షల మంది ఉన్నారని చెప్పారు. 25.89 లక్షల మంది యువ ఓటర్లు (20-29) ఉన్నట్టు తెలిపారు. ఢిల్లీలో13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఎన్నికల్లో అవకతవకలకు తావులేదు

నిర్దిష్ట గ్రూపులను టార్గెట్ చేసుకుని ఓటర్ల జాబితాలో వారి పేర్లు తొలగించడం, కొందరి పేర్లు చేర్చడం జరిగిందని కొందరు (రాజకీయ పార్టీలు) చేస్తున్న దుష్ప్రచారాన్ని రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. ఈవీఎంల గురించి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా కొందరు ఈవీఎంల అవకతవకలపై మాట్లాడుతున్నారని అన్నారు. ఈవీఎంలలో వైరస్, బగ్ కానీ, చెల్లని ఓట్లు కానీ ఉండవని, రిగ్గింగ్‌కు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇండియాలో 99 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారని, ఓటింగ్, మహిళా పార్టిసిపేషన్‌లో ఎన్నికల సంఘం కొత్త రికార్డులు సృష్టించిందని, త్వరలో 100 కోట్ల రిజిస్టర్డ్ ఓటర్లతో సరికొత్త రికార్డు నమోదు కానుందని చెప్పారు. మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటడం దేశంలో మహిళా సాధికారతను బలంగా చాటుతోందన్నారు.

కాగా, ఢిల్లీ ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ఫిబ్రవరి 23వ తేదీతో ముగియనుంది. 2020 అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను అప్పట్లో జనవరి 6న ప్రకటించగా, ఫిబ్రవరి 8న పోలింగ్ జరిగింది. ఫిబ్రవరి 11న ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ 62 స్థానాలు గెలుచుకుని విజయభేరి మోగించింది. బీజేపీ 8 సీట్లు దక్కించుకుంది. 2013, 2015, 2020లో జరిగిన ఎన్నికల్లో ఆప్ విజయం సాధించి వరుసగా నాలుగో సారి ఢిల్లీలో పాగా వేసేందుకు పావులు కదుపుతోంది. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వడంటూ అభివృద్ధి మంత్రంతో ఈసారి ఎన్నికల్లో బీజేపీ ప్రజల ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ సైతం బీజేపీ, ఆప్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నందున కాంగ్రెస్ ఒక్కటే ప్రత్యామ్నాయమని, ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తంచేస్తోంది.

కేటీఆర్‌కు ఈడీ మరోసారి

నోటీసులు

నేను న్యాయవ్యవస్థను గౌరవిస్తాను. కాలంతో పాటు నిజాలు బయటకు వస్తాయి' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

కేటీఆర్‌పై హైకోర్టు తీర్పు.. ఎవరెవరు ఏమన్నారంటే

ఎంతో ఉత్కంఠ రేపిన కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు చెప్పేసింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను ధర్మాసనం కొట్టి వేస్తూ మాజీ మంత్రికి షాక్ ఇచ్చింది. అంతే కాకుండా అంతకు ముందు రెండు సార్లు ఇచ్చి మధ్యంతర ఉత్తర్వులను కూడా న్యాయస్థానం ఎత్తివేసింది. న్యాయస్థానం తీర్పుతో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. మరోవైపు కేటీఆర్ పిటిషన్‌కు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కేసు నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అలాగే కేటీఆర్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని నేతలు చెప్పుకొచ్చారు. ఎవరెవరు.. ఏ విధంగా స్పందించారో ఇక్కడ చూద్దాం.

కటీఆర్ ఫేస్ చేయాల్సిందే: జూపల్లి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తప్పు చేయలేనప్పుడు కోర్టుకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కేసును కేటీఆర్ ఫేస్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. ఏసీబీ విచారణకు కేటీఆర్ సహకరించాలని.. హాజరు కావాలన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయిందని.. ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం అనేది కలగానే మిగిలిపోతుంది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు మంత్రి జూపల్లి.

వారికి కోర్టులు మద్దతు ఇవ్వవు: అద్దంకి దయాకర్

కేటీఆర్ విషయంలో తెలంగాణ హైకోర్టు తీర్పు ను స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ శతవిదాల ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అయితే దోపిడీ దారులకు కోర్టులు మద్దతు ఇవ్వవు అని దయాకర్ వ్యాఖ్యలు చేశారు.

మనీలాండరింగ్ కేసులా: వీహెచ్

బీఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్‌పై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని మాజీ ఎంపీ వీహెచ్ అన్నారు. ఫార్ములా 1 రేసులో మనీ లాండరింగ్ కేసులాగా అనిపిస్తోందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వంలో ఉంటే ఏ తప్పైనా చేయొచ్చు అనుకుంటే పొరపాటే అని వీహెచ్ హెచ్చరించారు.

కేటీఆర్.. నీకా భయమెందుకు: బల్మూరి వెంకట్

కేటీఆర్ ఇతర దేశాలకు పారిపోయే అవకాశం ఉందని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కామెంట్స్ చేశారు. కేటీఆర్ పాస్ పోర్ట్ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డ్రామారావు రోజూ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ సినిమా వాళ్ళ కంటే ఎక్కువగా డ్రామాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఏం తప్పు చేయలేదు అంటున్న కేటీఆర్ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మంత్రిగా పని చేసిన వ్యక్తికి విచారణ ఎలా చేస్తారో తెలియదా అని అడిగారు. లాయర్‌తో వస్తానని కేటీఆర్ కోర్టుకు దరఖాస్తు చేయలేదని.. తెలంగాణ ప్రజల సొమ్మును కేటీఆర్ దోచుకున్నారని ఆరోపించారు. కేటీఆర్ పొలిటికల్ స్టంట్ వేయకుండా విచారణకు సహకరించాలని హితవుపలికారు. కేటీఆర్‌కు మద్దతుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పునరాలోచించుకోవాలన్నారు. కాంగ్రెస్ కక్షపూరితంగా వ్యవహరించడం లేదని తెలిపారు. జైల్లో బీ కేటగిరి రూం కోసం కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జైల్లో మంచి రూం కోసం కేటీఆర్ లాయర్లతో సంప్రదింపులు చేస్తున్నారన్నారు. లొట్ట పీసు కేసులో కేటీఆర్‌కు ఇంత భయం ఎందుకు అని నిలదీశారు. కేటీఆర్ వి పొలిటికల్ స్టెంట్ వేస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వ్యాఖ్యలు చేశారు

సంక్రాంతి బంపర్ ఆఫర్

అమరావతి : సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీలో సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్టీసీ బస్సులో ఒకేసారి రెండువైపులా టికెట్ బుక్ చేసుకునే వారికి 10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే ఉంటాయని స్పష్టం చేసింది.సంక్రాంతి పండుగ దృష్ట్యా 7,200 అదనపు బస్సులను తెలంగాణ , ఇతర రాష్ట్రాలకు నడపాలని సంస్థ నిర్ణయించిందని ఆర్టీసీ ఎండీ మంగళవారం వెల్లడించారు. ఈనెల 8 నుంచి 13వ తేదీ వరకు అదనపు బస్సులను నడపనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153, బెంగళూరు నుంచి పలు చోట్లకు 375 బస్సులు, విజయవాడ నుంచి 300 బస్సులను నడుపనున్నామని వివరించారు. తిరుగు ప్రయాణాలకు ఈనెల 16 నుంచి 20 వరకు 3200 ప్రత్యేక బస్సులు అన్ని ప్రాంతాలకు నడుపుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నామని ఎండీ తెలిపారు.

బీజేపీ కార్యాలయంపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి

స్పందించాలి

హైదరాబాద్, జనవరి 7: (అక్షరం న్యూస్)

బీజేపీ వర్సెస్ కాంగ్రెస్.. మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్ నాంపల్లిలో హింసాత్మక ఘటనలు చెలరేగుతూనే ఉన్నాయి. ప్రియాంకగాంధీపై బీజేపీ నేత రమేష్ బిధూరి వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేస్తూ.. బీజేపీ ఆఫీసును ఇవాళ ఉదయం కాంగ్రెస్ కార్యకర్తలు ముట్టడించారు. కోడిగుడ్లు, రాళ్లతో దాడి చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణతో బీజేపీ ఆఫీస్ దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఆ ఘటనలో పలువురికి గాయాలు కూడా అయ్యాయి. అనంతరం గాంధీభవన్ దగ్గర సేమ్ టూ సేమ్ అదే సీన్ రిపీట్ అయింది. కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ గాంధీభవన్‌ను బీజేపీ ముట్టడించింది. బారీకేడ్లు తోసుకుని వెళ్లి గాంధీభవన్‌వైపు వెళ్లారు బీజేపీ యువ మోర్చా కార్యకర్తలు.. అక్కడ ఫ్లెక్సీలను చించి వేశారు. రేవంత్ సర్కార్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. పరిస్థితిని అదుపుచేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

కాగా.. బీజేపీ కార్యాలయంపై దాడిని.. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు.. కాంగ్రెస్ నేతలు.. గూండాలతో కలిసివచ్చి రాష్ట్ర బీజేపీ కార్యాలయంపై, బీజేపీ నేతలపై దాడులు చేశారని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాళ్లు, కర్రలతో బీజేపీ నేతల తలలు పగలకొడుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము తలుచుకుంటే కాంగ్రెస్ నేతలు ఎవరూ రోడ్ల మీద తిరగలేరని వార్నింగ్ ఇచ్చారు. తమ సహనాన్ని అసమర్థతగా భావించొద్దన్నారు. తాము కఠిన నిర్ణయాలు తీసుకోక ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని కిషన్ రెడ్డి సూచించారు.

మహేష్ గౌడ్ సీరియస్..

యూత్ కాంగ్రెస్ నాయకులపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీరియస్ అయ్యారు. నిరసనలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉండాలని సూచించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలు ఖండించాల్సినవే అని చెప్పారు. కానీ పార్టీ కార్యాలయంపై దాడికి దిగడం సరికాదన్నారు. బీజేపీ నేతల దాడి కూడా సరైంది కాదన్నారు. శాంతిభద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాలని సూచించారు.

అసలేం జరిగిందంటే..

ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే ఢిల్లీ రోడ్లను ప్రియాంకాగాంధీ బుగ్గల్లా మారుస్తామంటూ రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.. ఢిల్లీలోని కల్కాజీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. ఇదే అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి ఆమ్‌ఆద్మీ అభ్యర్థిగా ఢిల్లీ సీఎం ఆతిశీ బరిలోకి దిగారు. కాంగ్రెస్ నుంచి ఆల్కా లాంబా ఈ సెగ్మెంట్‌లో పోటీచేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రియాంకాగాంధీని ఉద్దేశించి రమేష్ బిధూరి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నా, దుమారం మాత్రం తగ్గలేదు. ఈనేపథ్యంలోనే బీజేపీ ఆఫీసును ముట్టడించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించారు. ఈ నిరసన కార్యక్రమం హింసాత్మకంగా మారింది.

ఫుడ్ పాయిజన్‌తో 23మంది

బాలికలకు అస్వస్థత

హైదరాబాద్, జనవరి 7: (అక్షరం న్యూస్)

కరీంనగర్ పట్టణం శర్మానగర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 23 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో 13మంది ఆస్పత్రిపాలయ్యారు. ఈ ఘటన జరిగిన పాఠశాలను అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయి పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పాఠశాలను పరిశుభ్రతగా ఉంచాలని ఆదేశించారు.

13మంది ఆస్పత్రిపాలు

గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి క్యాబేజీ కూరతో భోజనం చేశారు. అర్ధరాత్రి వేళ విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. దీంతో ఆందోళన చెందిన సిబ్బంది ఫుడ్‌పాయిజన్ జరిగి ఉంటుందని అంచనా వేసి బాలికలను ఆస్పత్రిలో చేర్పించారు. పది మంది విద్యార్థులకు మాత్రలు ఇచ్చి పంపించేశారు. మిగిలిన 13మందికి కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవులు అందిస్తున్నారు. ఎవరికి ప్రాణాపాయ పరిస్థితి లేదని ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి చెప్పడంతో పాఠశాల సిబ్బంది, బాలికల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

బతుకమ్మకుంటపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు

హైదరాబాద్, అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణపై హైడ్రాకు అనుకూలంగా హైకోర్టు తీర్పు. ఇచ్చింది. మంగళవారం తుది తీర్పులో బతుకమ్మ కుంటగానే హైకోర్టు గుర్తించింది కాగా బతుకమ్మ కుంట స్థలం తమదంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు. కొట్టివేసింది

అగ్రిమెంట్ ఆఫ్ సేల్ మీద గత 3 దశాబ్దాలుగా తనదిగా చెబుతున్న ఎడ్ల సుధాకర్‌రెడ్డికి హైకోర్టులో మంగళవారం చుక్కెదురైంది. బతుకమ్మ కుంట చెరువు పునరుద్ధరణలో హైడ్రా చర్యలు సక్రమమేనంటూ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

అంబర్‌పేటలో బతుకమ్మ కుంటను పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు హైడ్రాను సంప్రదించడమే కాకుండా..సంబంధిత పత్రాలను కూడా అందజేసిన విషయం విధితమే. చెరువుల పునరుద్ధరణలో భాగంగా నవంబరు 13వ తేదీన అబర్‌పేటలోని బతుకమ్మ కుంటను సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ . అదే రోజు పునరుద్ధరణకు హైడ్రా చర్యలు ప్రారంభించిన విషయం విధితమే.

అక్షరం పత్రిక కథనానికి స్పందన

ఆర్ అండ్ బి రోడ్డుకు నేషనల్ హైవే అధికారులు మరమ్మతులు....

ఎన్ . హెచ్. రోడ్డు నిర్మాణంతో నరకప్రాయంగా ఆర్ అండ్ బి రహదారి ప్రయాణం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 7 (అక్షరంన్యూస్)

అక్షర కథనానికి స్పందించిన నేషనల్ హైవే అధికారులు..రోడ్డు నిర్మాణం తో నరకప్రాయంగా ఆర్ అండ్ బి రోడ్డు ప్రయాణం అనే వార్తను అక్షరం దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు..ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు నిర్మాణం చేయబడుతున్న నేషనల్ హైవే నిర్మాణానికి కావాల్సిన మట్టి కంకర, ప్లేయష్, ఇనుము వంటి ముడి సరుకులు భారీ వాహనంతో అధిక బరువుతో కొత్త మిట్టిపల్లి నుంచి ఎన్ హెచ్ హైవే వరకు రాకపోకలు సాగించడంతో ఆర్ అండ్ బి రహదారి ఛిద్రం అవడంతో పాటుగా భారీ గుంతలు పడి రహదారిపై ప్రయాణిస్తున్న ప్రజలు వాహనదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని వార్తను అక్షరం కథనంలో ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. దానితో నేషనల్ హైవే అధికారులు మారుమత్తులు చేపట్టారు..ఈ సందర్భంగా అక్షరం దినపత్రికకు ప్రజలు వాహనదారులు అభినందనలు తెలిపారు.

ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలి...
వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దు...
మితిమీరిన వేగం ప్రమాదకరం..
మీపై ఆధారపడ్డ మీ కుటుంబాలను గుర్తుంచుకోవాలి..
వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7 (అక్షరంన్యూస్)

వైరా రవాణా శాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం
యూనిట్ కార్యాలయం, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మంగళవారం కార్యాలయంనకు వచ్చిన
లెర్నర్స్ లైసెన్స్ , డ్రైవింగ్ లైసెన్స్, వాహనాలు రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తు దారులకు , మాట్లాడుతూ.. ట్రాన్స్పోర్ట్ వాహనాల ఫిట్నెస్ కొరకు వచ్చిన డ్రైవర్స్ కు, రోడ్డు పైన వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకొనుట,హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. "నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా" అనే నినాదాన్ని రేడియం

స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు..కారులో ప్రయాణం చేసేటప్పుడు సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియ జేశారు..సెల్ ఫోన్ లో మాట్లాడుతూ, మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని వివరించారు.. అదేవిధంగా..18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లకు) వాహనాలు నడుపుట చట్టరీత్యా నేరం శిక్షహార్హులు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ బడే సాయిబ్, ప్రసాద్, కృష్ణారావు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటా..

సుందరయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 7 (అక్షరంన్యూస్)

ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడోద్దని తామంత అండగా ఉంటామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఆ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఎలా మరణించాడనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కుమారుడు విజయ్, పిల్లలతో మాట్లాడారు. ఎవరూ అధైర్య పడ వద్దని అండగా ఉంటామని అభయమిచ్చారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, నాయకులు మారేళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి,కృష్ణారెడ్డి, కె.వి,అడపా అనిల్ చౌదరి, పొన్నం కృష్ణయ్య, బండి బాల శౌరి,గుజ్జర్ల పూడి చింటూ కెవి,గోవిందు సురేష,దుగ్గిన్ని గోపయ్య, రాకేష్ కొత్తపెల్లి రాములు ,సర్వయీ పాపన్న జిల్లా అధ్యక్షుడు గోపి గౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పిల్లలందరికీ న్యూ ఇయర్ కానుకలు ...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

జి ఎస్ ఎస్ గ్రేస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో జిపిఎస్ కూచావల్లా ల్ పార్మీ బృందం పాక బండ బజార్ జిపి ఎస్ , సంభాని నగర్, బికే బజార్ , ఎంపి పి స్ జగ్గయ్య మిల్, ఎం పి పి ఎస్ కొత్తూరు, జడ్పీహెచ్ఎస్ కొత్తగూడెం, ఎం పి పి ఎస్ కొత్తగూడెం ఎస్సీ కాలనీ ఎం పి పి ఎస్ అల్లిపురం, అగ్రహారం కాలనీ, కొత్తూరు మరియు జిహెచ్ఎస్ శాంతినగర్ పాఠశాలకు నూతన సంవత్సరం మరియు క్రిస్మస్ పండుగ ల సందర్భంగా సుమారుగా 1170 మందికి రగ్గులు, స్నాక్స్ మరియు బొమ్మలు జిపిఎస్ శాంతినగర్ పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణ కుమారి, మరియు పిఎస్ హెచ్ఎం కట్ట వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా కానుకలను జిఎస్ఎస్ అధినేత వ్యవస్థాపకులు రెండవ బిషప్ జాకబ్ తరఫున సతీష్ మరియు టి జీవన్ పాల్గొని పై కానుకల న్నిటిని అందజేశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలందరూ జాకబ్ తరఫున అందజేస్తున్న కానుకలను స్వీకరించి చక్కగా చదువుకోవాలన్నారు.
వింటర్ సీజన్ లో ఈ రగ్గులను ఉపయోగించుకోవాలన్నారు. నా కాంప్లెక్స్ పరిధిలో ఉన్న సుమారు గా 1170 మంది విద్యార్థులకు అన్ని పాఠశాలలకు పైకానుకొలను అందజేసినందుకు జాకబ్ కృతజ్ఞతలు తెలియజేశారు. పిఎస్ హెచ్ఎం మాట్లాడుతూ పిల్లలంతా జాకబ్ ఇచ్చిన కానుకలు చక్కగా ఉపయోగించుకోవాలని పిల్లల తరఫున మరియు నా తరఫున జాకబ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. వారు నిండు నూరేళ్లు జీవించి పేద విద్యార్థులకు సేవలు అందించాలని ఆకాంక్షించారు.

దుగ్గిదేవర వెంకట్ లాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన... మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి (అక్షరంన్యూస్)

తల్లాడ మండల బిఆర్ఎస్ నేత,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్ కు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సంద్ర వెంకట వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు,తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు లు సంయుక్తంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకుడు దుగ్గిదేవర వెంకటలాల్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,మండల ప్రజలకు తన విశేష సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వెంకట్ లాల్ మాట్లాడుతూ నాకు జన్మదిన అభినందనలు తెలియజేసిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు,మాజీ తల్లాడ మండల ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చొరవ

కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్:
నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చొరవ తీసుకుంటామని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి అన్నారు. 38వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే అండ్ కుంపు ఛాంపియన్షిప్ 2025 పోటీలు షాద్నగర్లో నిర్వహించారు. ఈ పోటీల్లో నార్సింగి మున్సిపాలిటీకి చెందిన ఫ్రంట్ లైన్ అపార్ట్మెంట్ కోచ్ అక్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో 5 గోల్డ్ మెడల్, 3 సిల్వర్ మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా మెడల్ సాధించిన వారిని మున్సిపల్ చైర్మన్ తో కలిసి కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలపై ఆసక్తి ఉండి రాణించే వారికి తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు. అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం కలిగేలా చూస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ పెద్దలు మెడల్ సాధించిన వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన... కోరం కనకయ్య మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంప్ ఆఫీస్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని యాదవుల సమస్యలపై వివరించగా సానుకూలంగా పొంగులేటి స్పందించి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ విధంగా అయితే 6 గ్యారంటీల పథకాల అమలు జరుగుతూ ఉన్నదో, బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి కట్టుబడి ఉన్నదో, కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండిన యాదవుల సమస్యలను ఇప్పటికే గుర్తించామని, తప్పకుండా, త్వరలో అందరికీ న్యాయం చేకూర్చే విధానం ప్రకటిస్తామని హామీ ఇచ్చారని మల్లి బాబు యాదవ్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోత్ చింతు, మూల మధుకర్ రెడ్డి, చేపల శ్రీను, కంబాల ముసలయ్య, రాసాల నాగేశ్వర్రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ దాడి బాధాకరం

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్:
కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ కార్యాలయం, నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకుల దాడిని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య రాష్ట్రంలో బిజెపి కార్యాలయంపై దాడి జరగడం విడ్డూరమని అన్నారు. పార్టీ కార్యాలయ పై ఇలాంటి దుశ్చర్యలకు కాంగ్రెస్ పాలపడడం బాధాకరమని అన్నారు. ఇలాంటి దాడులకు పాల్పడిన వారిపై సీఎం రేవంత్ రెడ్డి కఠినంగా వ్యవహరించాలని అన్నారు. లేదంటే బిజెపి పార్టీ ఇలాంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తుందని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి వెంట నడుద్దాం - వర్గీకరణను సాధిద్దాం..

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు అమలుకావాలి..
ఎస్సీ వర్గీకరణ జిల్లాల వారీగా చేపట్టాలి..
ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో జరిగే మాదిగ విద్యార్థి యువగర్జన సభను విజయవంతం చేయాలి..
కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంట నడుస్తూ సమగ్ర కుటుంబ సర్వే - 2024 ప్రకారం తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా చేపట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీతో ముందుకు సాగాలని మాజీ టీపీసీసీ కార్యదర్శి, మాదిగ రాజకీయ వేదిక నాయకులు వక్కలగడ్డ సోమచంద్రశేఖర్, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ నందు నరసింహారావులతో కలసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పిడమర్తి రవి మాట్లాడుతూ... మూడు దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం కొనసాగుతుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాడు అమలు చేయబడిన ఎస్సీ వర్గీకరణ నేడు తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు వర్తింపజేసి అన్యాయం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కావాలని న్యాయమైన డిమాండ్ తో గత 11 సంవత్సరాలుగా విద్యార్థులు, యువకులు, మేధావులతో మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తోందని తెలిపారు. పార్లమెంట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేస్తానని ప్రధాని నరేంద్ర మోడీ 2024 తెలంగాణ రాష్ట్ర పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో మాదిగల ఓటు బ్యాంకు దండుకోవడానికి పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన బహిరంగసభలో వర్గీకరణ తానే చేస్తానని బూటకపు హామీ ఇచ్చి పార్లమెంట్లో చట్టం చేయకుండా బీజేపీ మాదిగలను మోసం చేసిందని దుయ్యబట్టారు. ఏ ఒక్క అగ్రవర్ణ నాయకుడు ఉద్యమం చేయకుండానే 2శాతం జనాభా లేని అగ్రవర్ణాల వారికి బిజెపి అగ్రవర్ణ పేదల పేరుతో 10% రిజర్వేషన్లు కల్పించి పార్లమెంట్లో చట్టం చేసిందని విమర్శించారు. అటువంటి మనువాద బిజెపి పార్టీకి ఎమ్మార్పీఎస్ అగ్ర నాయకుడు మద్దతు తెలిపి మాదిగ ఓట్లు వేయించడం, అంటకాగడం దారుణం అన్నారు. మాదిగలు, మాదిగ మేధావులు, రాజకీయ విశ్లేషకులు ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 1, 2024న ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం మాదిగ సమాజం జీర్ణించుకోలేకపోతుందన్నారు.

మాదిగల పక్షపాతిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ 1997లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, అదేవిధంగా 2008లో జస్టిస్ ఉషా మెహరా కమిషన్ ను వేసి ఎస్సీ వర్గీకరణపై సమగ్ర నివేదిక తీసుకున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల డిక్లరేషన్ లో ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అధికారంలోకి రాగానే చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు కార్యచరణ సిద్ధం చేస్తూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం వేశారన్నారు. తదనంతరం రాష్ట్రస్థాయి నివేదిక కోసం హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ తో ఏకసభ్య కమిషన్ వేసి సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు మద్దతుగా నిలుస్తూనే అనేక సభల్లో, సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించడం మాదిగల ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించేది మాదిగ సామాజిక వర్గమేనని, పదిమంది ఎమ్మెల్యేలకు గెలుపులో మాదిగలు కీలకంగా ఉన్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాలు ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ పదవులను ఖమ్మం జిల్లాకు చెందిన మాదిగలకు వచ్చే విధంగా పదిమంది శాసనసభ్యులు కూడా కృషి చేయాలని, అదేవిధంగా నామినేటెడ్ పదవుల్లోనూ, రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పదవుల్లోనూ మాదిగ సామాజిక వర్గానికి అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే - 2024ను చేపట్టిందని, ఆ జనాభా లెక్కల ఆధారంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని, ఎస్సీ వర్గీకరణను జిల్లాల వారీగా అమలు చేయాలని ప్రధాన డిమాండ్ గా ఫిబ్రవరి 2, 2025న మాదిగ సంఘాల ఐకాస, విద్యార్థి, యువజన సంఘం ఆధ్వర్యంలో మాదిగ విద్యార్థి యువగర్జన సభను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నిర్వహించబోతున్నామని అన్నారు. దానికి మాదిగ విద్యార్థి, యువజన, ప్రజా సంఘ మేధావులు, కవులు, కళాకారులు వేలాదిగా హాజరై మాదిగ విద్యార్థి యువగర్జనను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి, తోళ్ల రాకేష్, పాతకోటి కరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను సామాన దృష్టితో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్:

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోనీ అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ వెల్లడించారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయల అభివృద్ధి పనులను చేపట్టినట్లు ఆయన వివరించారు. మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండల పరిధిలోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో రూ.5.60 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనుల ప్రారంభోత్సవంలో భాగంగా మంచిరేవులలోని ఇంద్రమ్మకాలనీలో రూ.కోటితో యూజీడీ,వీడీసీసీ రోడ్,మంచిరేవులలోని ఇందిరమ్మ కాలనీలో రూ.30 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి,మంచిరేవులలో రూ.30 లక్షలతో రోడ్డు బీజేఆర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం,మంచిరేవులలో రూ.30 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం,నార్సింగిలోని బాలాజీనగర్ లో రూ.2 కోట్లతో డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణం,నిసార్ హోటల్ వద్ద వీడీసీసీ రోడ్డు నిర్మాణం కొరకు రూ.15 లక్షలు,మంచిరేవులలోని 10 వ వార్డ్ లో స్మశాన వాటిక అభివృద్ధి కోసం రూ.కోటి, సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు డివైడర్ నిర్మాణ పనులకు రూ.40 లక్షలు,గండిపేట్ సర్కిల్ నుంచి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వరకు వీధి దీపాల కొరకు రూ.15 లక్షల అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చేసే వరకు నిరంతరం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధితో చర్చించడం జరుగుతుందని అన్నారు. ఎవరికి ఏ సమస్యలు రాకుండా శాశ్వత ప్రాతిపదికన పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన గేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్,టీపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి,నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మన్ విజయ్ బాబు,గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్,నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, కౌన్సిలర్లు ఉషారాణి, ప్రవళిక కిరణ్,
పాపి రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్, ప్రేమ్, ఆర్. నర్సింహా, దుబ్బ లక్ష్మణ్, శ్రీరాములు, బి రవి, ప్రవీణ్ యాదవ్, నర్సింహులు, హరి శంకర్, కైరం కొండా రాము, తదితరులు పాల్గొన్నారు.

బిసిడిక్లరేషన్ నుప్రభుత్వంవెంటనే అమలు చేయాలి

బిజెపి ఓబీసీమోర్చా నాయకుల డిమాండ్

తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ ను కలిసి వినతి పత్రంఅందజేత

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 7/అక్షరంన్యూస్:ఎన్నికల సందర్భంగా కామా రెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినబిసి డిక్లరే షన్ నువెంటనే అమలుచేయాలని డిమాం డ్ చేస్తూ బిజెపిఓబీసీ మోర్చా ఎల్లారెడ్డి శా ఖ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ అల్లం మహేందర్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతనఎన్నికలమే నిఫెస్టోలో భాగంగాఅధికారంలోకి వచ్చిన6 నెలలలోపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ను కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని గుర్తు చేశారు అలాగే ప్రతి సంవత్సరం బీసీలకు కేటాయిస్తామన్న20,000 కోట్ల బడ్జెట్ ఇప్ప టివరకు అమలు కాలేదని గత సంవత్సర 20 వేల కోట్లతో కలిపి ఈ బడ్జెట్లో మొత్తం 40 వేల కోట్ల బడ్జెట్ ను బీసీలకు కేటాయిం చాలని లేనిపక్షంలో బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి పెద్ద ఎత్తు న ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించా రుఈ కార్యక్రమంలో బిజెపిసీనియర్ నా యకులు మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్ మర్రి బాలకిషన్ బిజెపి మండలఅధ్యక్షుడు నర్సింలు బీజేవైఎం పట్టణఅధ్యక్షుడు కుచ లకంటి శంకర్ ఓబిసి మోర్చా పట్టణ అధ్య క్షుడు శివ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణకే తలమానికంగా ఖమ్మం "ఖిల్లా"

ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం...
పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం ..
సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే..
పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు..
పర్యాటకం గుమ్మంగా "ఖమ్మం" కావాలి..
ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్, వ్యూ పాయింట్..
స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి ..
నెలకొండపల్లి బౌద్ధ స్థూపం భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల
పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం ఖిల్లా తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

నాణ్యతకు పెద్దపీట....

టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

భారీ సంఖ్యలో పర్యాటకులు....
ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

హంగులతో రూపురేఖలు మారనున్న ఖిల్లా..
ఖిల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యుస్ మెంట్ పార్కులు, ఖిల్లా పై మీనీ థియేటర్, రెస్టారెంట్, షాపింగ్ మాల్స్, వాటర్ ఫౌంటెన్ ,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు. ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.
కలెక్టర్ కు ప్రత్యేక ఆదేశాలు....
ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు, ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

సుందరికరణకు నిధులు కేటాయింపు....
ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

....రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు
మంథని పట్టణానికి రింగ్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు
6 నెలలో పురపాలక కార్యాలయం పూర్తి చేయాలి
24 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రతినిధి, జనవరి-07 అక్షరం న్యూస్

మంథని పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని లో పలు అభివృద్ధి పనులకు లిజిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయా శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి తో కలిసి మంథని పట్టణంలో ర్యటించి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా 24 కోట్ల 5 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 30 కోట్లతో రోడ్లు, డ్రైయిన్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. నేడు పురపాలక కార్యాలయం, డంపింగ్ యార్డ్ నందు సేగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్ షెడ్, ఆఫీసు రూమ్ సెక్యూరిటీ రూమ్ ,టాయిలెట్స్, వేయింగ్ బ్రిడ్జ్ పెద్దపల్లి, గోదావరిఖని, కాటారం నుండి మంథని పట్టణానికి వచ్చే రొడ్డు ప్రారంభంలో ఆర్చిలను 9 కోట్ల 20 లక్షలతో చేపట్టామని అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో శ్రీరామ్ నగర్ నుంచి మాత శిశువు హాస్పిటల్ , పోచమ్మ వాడ నుంచి గోదావరిఖని క్రాస్ రోడ్ , లైన్ గడ్డ, గంగాపురి క్రాస్ రోడ్, గిట్ల రమణారెడ్డి విగ్రహం, కూచి రాజు పల్లి క్రాస్ రోడ్ వద్ద 6 కోట్ల 71 లక్షలతో సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు. పట్టణంలో సమీకృత వెజ్, నాన్ వెజ్ సమీకృత మార్కెట్ నిర్మాణం, వివిధ వార్డులలో సిసి రోడ్లు, సైడ్ డ్రైయిన్ నిర్మాణ పనులను 8 కోట్ల 14 లక్షలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. ఈరోజు మొత్తం పట్టణంలో 24 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని మంత్రి తెలిపారు.6 నెలల కాలంలో మున్సిపల్ కార్యాలయం నిర్మాణం పూర్తి కావాలని మంత్రి అధికారులకు సూచించారు. గత 10 సంవత్సరాలలో మంథని ప్రాంతం ఆశించిన అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి సహచర మంత్రుల సహకారంతో మంథని నుంచి మంచిర్యాలను కనెక్ట్ చేస్తూ 140 కోట్లతో గోదావరి నదిపై బ్రిడ్జి మంజూరు చేసుకున్నామని, అదే విధంగా మంథని పట్టణానికి రింగ్ రొడ్డు నిర్మాణం వల్ల పట్టణ విస్తరణ పెరుగుతుందని మంత్రి తెలిపారు.మంథని పట్టణ విస్తరణ జరుగడం వల్ల దేశ విదేశాలలో ఇతర ప్రాంతాలలో స్థిర పడిన ప్రజలు సొంత గ్రామాలలో ఇండ్లు నిర్మించుకునేందుకు, ఇక్కడ పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉంటుందని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రోడ్ల అభివృద్ధి ద్వారా వాణిజ్య సదుపాయాలు మెరుగవుతాయని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల సంతోషంగా ఉన్నారని, రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్ అందించడంతోపాటు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా క్రింద అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేలకు పెంచుతున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రైతు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, పెట్టుబడి సహాయం, రైతులు వివరాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కేబుల్ ఛానల్ లో సామాజిక మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. అనంతరం మంత్రి ఆలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ రాజయ్య , ఈఈ సంపత్ , ఏ. ఈ. మౌనిక , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లిచే జారీ చేయనైనది.

మీడియా హక్కులు కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలి.
జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం తేవాలి.
ప్రజా సంఘాల నాయకుల డిమాండ్.
బస్తర్ మృతుడు చంద్రకార్ కు నివాళి.

పెద్దపల్లి టౌన్ జనవరి 7 అక్షరం న్యూస్

మీడియా హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం బస్తర్ లో హత్యకు గురైన జర్నలిస్టు చంద్రకార్ కు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం నివాళులర్పించారు. టీయుడబ్ల్యూజె దాడుల నివారణ కమిటీ జిల్లా కన్వీనర్ సీపెల్లి రాజేశం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాసు. అశోక్, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు ముదిమడుగుల మల్లన్న, దళిత లిబరేషన్ ప్రంట్ రాష్ట్ర కన్వీనర్ మార్వాడి సుదర్శన్, రైతు సంఘం నాయకుడు, సామాజిక ఉద్యమకారుడు ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, తెలంగాణ పీపుల్స్ జేఏసి నాయకులు పొన్నం రాజమల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం మాట్లాడుతూ బస్తర్ లో జర్నలిస్టు చంద్రకార్ హత్యను తీవ్రంగా ఖండించారు. చంద్రకార్ హత్యపై సీబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 కోట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులు, హత్యలు నిరోధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకురావాలని అభిప్రాయపడ్డారు. కార్పొరేట్, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తున్న పాలకులు దోపిడీదారులు అక్రమాలను వెలుగులోకి తీస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం, హత్యలకు పాల్పడడం ఆటవిక చర్యలని అన్నారు. ప్రజల జీవన విధానాన్ని ధ్వంసం చేస్తున్న వారి అక్రమాలను మీడియా వెలుగులోకి తీస్తుంటే తట్టుకోలేని అక్రమార్కులు రాజ్యం ముసుగులో దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యం పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రాజ్యం కుట్రలను తిప్పికొట్టడంలో జర్నలిస్టులు నిర్భయంగా నిజాలను వెలికితీసి ప్రజలకు వివరించాలని సూచించారు.

పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా పాలకులు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ మీడియా హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత పాలకులదేనని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రమొగిలి, అశోక్, దాడుల నివారణ కమిటీ కన్వీనర్ సీపెల్లి రాజేశం, టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వీరమల్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకు సంఘాలకు అతీతంగా కలిసి కట్టుగా పోరాడుదామని అన్నారు. పాలకులు ద్వంద వైఖరి విడనాడి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేలా ప్రత్యేక చట్టాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన జర్నలిస్టు అమరులకు నివాళులర్పించారు. సమావేశంలో జర్నలిస్టు సంఘాల నాయకులు దొమ్మటి రాజేష్, జిలకర రమేష్, మొదుంపల్లి సాగర్, ఈదునూరు జైపాల్, జాపతి సంజీవ్, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలి

.... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని మహిళా సంఘం సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పేద మహిళా సంఘ సభ్యులకు ప్రభుత్వం స్త్రీ నిధి సంస్థ ఏర్పాటు చేసిందని, మహిళలు స్త్రీ నిధి రుణాలను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని, మైక్రో ఫైనాన్స్ సంస్థల ద్వారా ఇచ్చే అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళా సంఘ సభ్యులకు స్త్రీ నిధి సంస్థ ద్వారా రుణాలను అందించే విధంగా స్త్రీ నిధి సిబ్బంది, మెప్మా సిబ్బంది చూడాలని, ప్రతి సంఘ సభ్యురాలు జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని, సమాఖ్య సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి పొదుపు రుణాల రికవరీ 100 శాతం జరిగేలా చూడాలని, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు రుణాలను అందించే సంఘ సభ్యులు ఆర్థిక సస్థిర జీవనోపాదులు పెంపొందించాలని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, పెద్దపల్లి సుల్తానాబాద్, మంథని పట్టణ ప్రాంతాలలో మొత్తం 213 మహిళ సమాఖ్యల కు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 6 కోట్ల 11 లక్షల రుణాలను స్త్రీ నిధి ద్వారా అందించడం జరిగిందని అన్నారు.రామగుండం పట్టణ సమాఖ్యలో 13 సంవత్సరాల తర్వాత స్త్రీ నిధి రుణాలు అందుబాటులోకి తెచ్చామని, రామగుండం సమాఖ్య సభ్యులందరూ రుణాలను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.3 లక్షల సౌభాగ్య రుణంతో కిరాణా షాపు.. పెద్దపల్లి పట్టణ మహిళ సమాఖ్య లోని సి.హెచ్ స్వతంత్ర భారతి స్త్రీ నిధి ద్వారా 3 లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది కిరాణా షాపు పెట్టుకున్నామని, కిరాణా షాపుతో జీవన విధానం మెరుగుపడిందని, తక్కువ వడ్డీకి రుణం మంజూరు చేసిన స్త్రీ నిధి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. లిలిబోటిక్ - టైలరింగ్ జీవనోపాధి సుల్తానాబాద్ మహిళా పట్టణ సమాఖ్య చెందిన కొండా రాధా శ్రీనిధి సంస్థ ద్వారా మూడు లక్షల రూపాయల సౌభాగ్య రుణం పొంది బోటెక్ %డ% టైలరింగ్ జీవనోపాధి పెట్టుకోవడం జరిగిందని, దీని వల్ల కుటుంబ ఆర్థిక అవసరాల తీరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.లి13 సంవత్సరాల తర్వాత రామగుండం

పట్టణ మహిళా సమాఖ్యలో స్త్రీ నిధి రుణాలు.. రామగుండం పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు లతా మోహన్ అధికారుల చోరువతో 13 సంవత్సరాల తర్వాత ఈ ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి రుణాలు అందించడం ప్రారంభించారని, దీనివల్ల మైక్రో ఫైనాన్స్ సంస్థలకు రుణాల కోసం వెళ్లడం లేదని, అతి తక్కువ వడ్డీకి స్త్రీ నిధి రుణాలు లభించడం చాలా సంతోషంగా ఉందని, స్త్రీ నిధి రుణాలు అందించడంలో చెరువు చూపించిన అదనపు కలెక్టర్, ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా పక్షం వహిస్తున్న "అక్షరం" దినపత్రిక

-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు
-అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్బీ

ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై సంధిస్తూ, అక్షరం దినపత్రిక ప్రజల పక్షం వహిస్తుందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ సరికొత్త వార్త కథనాలతో ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో అక్షరం దినపత్రిక ముందుంటుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు అందిస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల గొంతుకగా మారి తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజా చైతన్యం చేయడంలో అక్షరం దినపత్రిక ఎప్పుడు ముందుంటుంది అన్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసే అధికారులు, ప్రజాప్రతిధులపై ప్రత్యేక కథనాలు అందిస్తూ ప్రోత్సాహకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రశంసించారు.అలాగే అవినీతి అక్రమాలపై సమర శంఖం పూరిస్తూ.. అక్షరం పత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి అక్షరం ప్రతినిధి దొమ్మటి రాజేష్, అక్షరం పత్రిక విలేకరులు చింతం కిరణ్, నూనె శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు

వినూత్న రీతిలో ఆకట్టుకుంటున్న "అక్షరం"

-అధికారుల సేవలను గుర్తిస్తూ ప్రత్యేక కథనాలు
-ఆకర్షణీయంగా అక్షరం క్యాలెండర్
-పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గజ్జి కృష్ణ
-ఏసిపి కార్యాలయంలో అక్షరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

రోజురోజుకు వినూత్న రీతిలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న అక్షరం దిన పత్రిక అందరినీ ఆకట్టుకుంటుందని పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ప్రతిబింబిస్తూనే, మరోవైపు అధికారుల సేవలను గుర్తిస్తూ వారిని కీర్తిస్తూ చక్కని కథనాలు అక్షరం దినపత్రికలో అక్షర రూపం ఇస్తున్నారని ఆయన ప్రశంసించారు. పెద్దపల్లి ఏసిపి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వచ్చిన తర్వాత మీడియా ప్రభావం తగ్గిన కూడా "అక్షరం"దినపత్రిక తన గుర్తింపును కొనసాగిస్తుందని ఆయన అన్నారు. అక్షర దిన పత్రిక యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆకర్షణీయంగా ఉందని కితాబ్ ఇచ్చారు. నిరంతరం ప్రజా సమస్యలపై తన అక్షరాలతో ప్రజా పక్షంగా పోరాడుతున్న అక్షరం పత్రికను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్, అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్, విలేకరులు చిందం కిరణ్ నూనె శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

3 రోజులు త్రాగునీటి సరఫరా నిలిపివేత

... ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్
జనవరి 7 నుంచి జనవరి 9 వరకు నీటి సరఫరా బంద్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి-07 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి పట్టణం, పెద్దపల్లి మండలం, శ్రీరాంపూర్ మండలం, ఓదెల మండలంలోని కొన్ని గ్రామాలలో మూడు రోజులపాటు త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లిలోని శాంతి నగర్ వద్ద వేసిన పైప్ లైన్ లీకేజ్ మరమ్మత్తు పనులు చేసేందుకు జనవరి 7 నుంచి జనవరి 9 వరకు త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు. క్రీడలు కూడా ఎంతో అవసరం స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు

ఓదెల/ పెద్దపల్లి జనవరి 07 (అక్షరం న్యూస్)

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామంలోని ఉన్నత ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నాంసాన్పల్లి గ్రామానికి చెందిన ఈరవేణ శ్రీకాంత్ ముదిరాజ్ తన సొంత ఖర్చులతో స్పోర్ట్స్ దుస్తులను విద్యార్థులకు బహుకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులతో తన వంతు 10 లక్షల రూపాయలు పాఠశాల కేటాయిస్తారని అదేవిధంగా విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని దీనికి ముందుకు వచ్చి విద్యార్థులకు క్రీడ దుస్తులు అందించడం గొప్ప విషయం అని అలాంటి వ్యక్తులు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాలు, ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

.... ఇన్చార్జి డిటిఓ ఎస్.కె మసూద్ అలీ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ, ఎంవీఐ స్వప్న, ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లిలో విధ్యార్థులకు, సుల్తానాబాద్ లో లారీ ఓనర్లు, డ్రైవర్లకు మంగళవారం రోడ్డు భద్రత నిబంధనలపై వేర్వేరుగా అవగాహణ కల్పించారు. వాహనాలకు అన్ని దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వేగం కన్నా ప్రాణం ముఖ్యమని వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. విధ్యార్థులు రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లారు యూనియన్ నాయకులు, సభ్యులు, విధ్యార్థులు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 8న సదరం స్లాట్ బుకింగ్

... డి.ఆర్.డి.ఓ. - ఎం.కాళిందిని

పెద్దపల్లి, టౌన్ జనవరి -07 అక్షరం న్యూస్

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 8న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, సదరం క్యాంప్ జనవరి 9న, జనవరి 23న పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో , జనవరి 17న, జనవరి 30న గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 9న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జనవరి 23న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో నిర్వహించు సదరన్ క్యాంపులో శారీరక అంగ వైకల్యం గలవారు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 17న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జనవరి 30న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దివ్యాంగులు జనవరి 8న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని అన్నారు . కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు ఇంతకు మునుపే మీసేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసినట్లయితే మీరు ఇచ్చిన మొబైల్ నెంబర్ కు డిపార్ట్మెంట్ ద్వారా క్యాంప్ యొక్క వివరాలు మెసేజ్ (ఎస్.ఎం.ఎస్.) ద్వారా వస్తాయని, అట్టి మొబైల్ ఫోను తప్పనిసరిగా క్యాంపుకు తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్. ఎం.కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

అడిషనల్ డిస్ట్రిక్ట్ కోర్టు ప్లీడరు

శంతన్ కుమార్‌కు సన్మానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అడిషనల్ డిస్టిక్ కోర్టు గవర్నమెంట్ ప్లీడర్ గా శాంతన్ కుమార్ , మున్సిప్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా టీ.సౌజన్య పాండురంగారావు నియమితులైన సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ అధ్యక్షతన , 11వ డివిజన్ నాయకులు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు, ఈ కార్యక్రమంలో ముష్క రవి కుమార్, సిరిగ సంజయ్ కుమార్, పులిపాక ప్రవీణ్ వరలక్ష్మి, మండ శ్రీధర్ ఆసంపల్లి రవి, జానకి, పెట్టం వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, 11వ డివిజన్ అధ్యక్షులు గుడికందుల రవి, దుర్శెట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోదాటి శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్, కోల భీమయ్య మరియు లాయర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 07(అక్షరం న్యూస్):

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అందులో భాగంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లో 2025 -26 ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ రెహమాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతిలో ప్రవేశం పొందడానికి ఏప్రిల్ 13న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్షకు హాజరు కావాలనుకునే విద్యార్థులు జనవరి 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రూ.125, ఓసి విద్యార్థులు రూ.200 అడ్మిషన్ ఫీజు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. అలాగే ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు కూడా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

కార్పొరేషన్ ఏర్పాటుకు....

గిరిజన చట్టాలకు సంబందం లేదు

త్వరలోనే హరిత కన్వేక్షన్ పనులు పూర్తి

కార్పొరేషన్ ద్వారా పరిపాలన సౌలభ్యం మాత్రమే... రిజర్వేషన్లు కొల్పోయేది లేదు

కార్పొరేషన్ ఏర్పాటుతో ఆస్తుల విలువ పైపైకి.... ట్యాక్సులు నామమాత్రమే

ఇక 365రోజుల ఉపాధి ...ఉద్యోగులకు హెచ్. ఆర్.ఎ పెరిగే అవకాశం

నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర సిఎం, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు ఎమ్మెల్యే : కూనంనేని

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.07/ అక్షరం న్యూస్: కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజన చట్టాలకు, రిజర్వేషన్లను సంబందం లేదని అవి ఉత్తి అపోహలు మాత్రమేనని కొత్తగూడెం నియోజవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు స్పష్టం చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం లోని హరిత కన్వెంక్షన్ హాల్ నందు సీపీఎఐ, కాంగ్రెస్ పార్టీ, టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు మాట్లాడుతూ ముందుగా కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ రెండు జంట పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని 7 గ్రామపంచాయతీలతో నూతన కార్పొరేషన్ ఏర్పాటు కానున్నట్ల వివరించారు. కార్పొరేషన్ ఏర్పాటుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక నిధులు వస్తాయని, అభివృద్ధి విస్తృతంగా జరుగుతుందని పేర్కొన్నారు. కార్పొరేషన్ లో ఆస్తుల విలువ పెరుగుతుందని, ట్యాక్సులు పెరుగుతాయని కొద్ది మంది అపోహ పడుతున్నారని, భారీ మొత్తంలో టాక్స్ లు ఉండవన్నారు. విద్యార్థులకు వీసా, పాస్ పోర్ట్ పొందుటకు సులువుగా ఉంటుందన్నారు. జిల్లాలో బొగ్గు, విద్యుత్, ఖనిజాలు ఉన్నాయి కాబట్టి ఆధారిత అభివృద్ధికి పరిశ్రమలు ఏర్పాటుకు అవకాశం ఉంటుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు అవుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుతో గిరిజనుల రిజర్వేషన్లు కోల్పోతారని అపోహలు వద్దని, పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదని ఇందుకు ఉదాహరణ మధ్య ప్రదేశ్, ఛత్తీస్గఢ్, జార?ండ్ గిరిజన రాష్ట్రాలని, గిరిజన ప్రాంతం ,గిరిజన చట్టాలు అమలులో ఉన్న రాష్ట్రాలైనప్పటికీ కార్పొరేషన్ విధానం అమలులో ఉందని వివరించారు.

పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగక 29 ఏళ్ళు

పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు జరగక ఇప్పటికీ 29ఏళు కావస్తోందని, ఎన్నికలకు అడ్డంకులు ఏంటో తెలివని పరిస్థితి నెలకొందని, కార్పొరేషన్ ఏర్పాటు పాల్వంచ కు పరిపాలన పట్ల వరప్రదాయిని అని, కార్పొరేషన్ ఏర్పాటుతో ప్రజలకు విముక్తి కలుగుతుందని తెలిపారు. రిజర్వేషన్లు, గిరిజన చట్టాలకు ఎటువంటి నష్టం ఉండదని, పరిపాలనకు రిజర్వేషన్లకు సంబంధం లేదని మరోసారి స్పష్టం చేశారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం డిస్టెన్స్ లిమిటేషన్ నిబంధన లేదు కాబట్టి కొత్తగూడెం ఎయిర్పోర్ట్ ఏర్పాటు అనుకూలంగా ఉంటుందని, జిల్లాలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, రెండు ఆర్టీసీ బస్టాండ్ ల నూతన నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని, జిల్లా పరిషత్ కార్యాలయం, ఎం ఆర్ఓ, ఎంపీడీవో కార్యాలయాలకు నూతన భవనాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు, నూతన బొగ్గు బావుల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, స్పోర్ట్స్ అభివృద్ధి ఇండోర్ స్టేడియం, ఐటీ హబ్

జులాజికల్ పార్క్ ఏర్పాటుకు అవకాశం.రాష్ట్రంలోనే మన జిల్లా రెండవ పారిశ్రామిక జిల్లాగా ఉందని తెలిపారు. కొత్తగూడెం పట్టణ లాక్ష్మీదేవిపల్లి మండలంలో తన హయంలోనే హరిత కన్వెంక్షన్ ఏర్పాటు కు కృషి చేయడం జరిగిందని, త్వరలో హరిత కన్వెంక్షన్ పనులు పూర్తి చేసుకుని ఘనంగా ప్రారంభించుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఉందని కొత్తగూడెం అభివృద్ధి జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభివృద్ధికి ముఖ్యమంత్రిని సానుకూల దృక్పథంతో సహకరించాలని కోరారు.

43వ డివిజన్‌లో సిసి రోడ్ ప్రారంభం

కాంగ్రెస్ పార్టీ నాయకులు 43 వ డివిజన్ లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో 80 లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్నికల సమయంలో ప్రచారంలో బాగంగా మన శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వీది లో ఈ రొజు మన రామగుండం ఎమ్మెల్యే గారి ఆదేశాలతో ఈ రోజు స్థానిక 43 వ డివిజన్ లో 80 లక్షల రూపాయలతో సీసీ రోడ్ మంజూరు చేశారు.లికాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రామగుండం కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం ప్రారంభించారు.సందర్భంగా మాట్లాడుతూ ఇన్ని నిధులు ఇచ్చి అభివృద్ధి చేస్తున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ 43 వ డివిజన్ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసారు అదేవిధంగా రామగుండం నియోజకవర్గం లో ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దృష్టికి కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క గారు స్థానిక మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు సూచనల సలహాలతో ఈ ప్రాంత శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ అన్నగారు పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తున్నారని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారిదర్శకంగా వ్యవహరిస్తామన్నారు ఎమ్మెల్యే పరిపాలనలో ఎలాంటి అవినీతి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ పార్టీ మరియు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారి ధ్యేయం అన్నారు.లిఅనంతరం బిసి సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ మాట్లాడుతూ రోడ్డుకు సహకరించి వేడెల్పుకు సహకరించిన 43 వ డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు రామగుండం నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు రామగుండం నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు అదేవిధంగా గత పాలకులు చేయడం వలన రామగుండం నియోజకవర్గం వెనుకబడిన విషయం ప్రతి ఒక్కరు కూడా గమనించాల్సిన అవసరం ఉంది ఎన్నడూ లేని విధంగా నిరంతరం ప్రజల పట్ల చిత్తశుద్ధితో అభివృద్ధిని ముందడుగులో నడిపిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ ధన్యవాదాలు తెలిపారు. లిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగు స్వామి గారు,పాత పెల్లి ఎల్లయ్య గారి,ముస్తఫా గారు 43 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు రామస్వామి, రామకృష్ణ, స్వరాజ్ , అడప కృష్ణ,మంతెన శ్రీకాంత్,మరియు పెద్ద ఎత్తున డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

కాంగ్రెస్ సర్కార్ లో గ్రామాలకు మహర్ధశ. ఎమ్మెల్యే విజయరమణ రావు.

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జనవరి 7, అక్షరం న్యూస్.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్టు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. సుల్తానాబాద్ మండలం కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రామునిపల్లి, కనుకులలో రూర్బన్ పథకం కింద నిర్మించిన గోదాములను,సొసైటీ కార్యాలయం విస్తరణ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామం నుండి తొగర్రాయి గ్రామం వరకు ఉన్న రోడ్డును త్వరలోనే డబుల్ రోడ్డుగా విస్తరించినట్టు తెలిపారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం నుండి కనుకుల, ఓదెల మండలం ఉప్పరపల్లి మీదుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు ఉన్న అనేక గ్రామాలను కలిపే రోడ్డును డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేస్తానని వివారించారు. నియోజకవర్గంలో తొలి దశలోనే ఈ పనులను సుల్తానాబాద్ మండలంలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించి ఆయా సంఘాలను ఆర్థికంగా బోలోపేతానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగా రూ. 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టామని, త్వరలోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల పథకానికి శ్రీకారం చుట్టనున్నట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు కోట వీణ , ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సీఈవో బొంగోని శంకర్, డిసి ఓ, సహకార సంఘం పాలకవర్గం, కేడీసీసీబీ డైరెక్టర్, సుల్తానాబాద్ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సుద్దాల సింగిల్ విండో చైర్మన్

మహిపాల్ రెడ్డి, చిలుక సతీష్ , గాజుల రాజమల్లు, మీస సత్యనారాయణ, ఇళ్ళందుల శ్రీనివాస్, తిప్పరపు సంపత్, లింగయ్య గౌడ్, రాజీ రెడ్డి, సాయి, గడ్డం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజుకుంటున్న రాజకీయ వేడి

బి.ఆర్.ఎస్. వ్యూహాత్మక ఎదురుదాడి. మలుపులు తిరుగుతున్న ఈ కార్ రేసింగ్ కేసు. కె.టి.ఆర్. అరెస్ట్ అవుతారా.!

సుల్తానాబాద్,(అక్షరం ప్రతినిధి). జనవరి 07. (మహమ్మద్ యూసుఫ్ అలీ)

తెలంగాణ రాజకీయం ఇప్పుడు కే.టీ.ఆర్.అరెస్ట్ అనే అంశం చుట్టూ తిరుగుతోంది. అన్ని రాజకీయ పక్షాలు ఏం జరుగుతుందో అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఎత్తులు, పైఎత్తులతో అధికార కాంగ్రెస్, బీ,ఆర్,ఎస్, రాజకీయ పావులు కదుపుతున్నాయి. తనను అరెస్ట్ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి ప్రయత్నం చేస్తున్నారని, పలు సందర్భాల్లో బీ.ఆర్.ఎస్.వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.టీ.ఆర్ ఆరోపణ మంగళవారం రోజు కోర్టు తీర్పు తర్వాత నిజమవుతుందా? అనే ప్రశ్న తలెత్తింది. తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేయవచ్చని కే.టి.ఆర్.ముందే పసిగట్టి,ముఖ్యమంత్రి పై అలాంటి ఆరోపణలు చేశారా అనే అనుమానం తేలేత్తుతుంది. ప్రజల్లో తాను నిజాయితీ పరుడిననే సంకేతమిస్తూ కాంగ్రెస్ వైపు కు సమస్యను మళ్లించి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని రాజకీయ వర్గాల విశ్లేషణ.ఈ కార్ రేసింగ్ లో ఎలాంటి అవినీతి జరగలేదని,ఇదంతా రాజకీయ కుట్రగా ప్రజలోకి తీసుకువెళ్లి సానుభూతి సాధించే దిశగా ప్రయత్నాలు జోరంధుకున్నాయి, అందులో భాగంగానే పార్టీ నాయకులు కె.టి.ఆర్ పై అధికార పార్టీ కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని టి.వి డిబేట్ల లో వాధించడం మొదలయ్యింది. హైకోర్టులో తగిలిన ఎదురుదెబ్బ విషయం ప్రజల్లోకి రాజకీయ కక్ష సాధింపు గా తీసుకెళ్లాలనే బీ.ఆర్.ఎస్. సీరియస్ గా కసరత్తు చేస్తోంది.ఈ కేసు విషయాన్ని పూర్తి గా రాజకీయ కోణంగా మలిచి ప్రజల్లో పట్టు సాధించాలనే రాజకీయం మొదలయ్యింది. ఫార్ములా ఈ కార్ రేసింగ్ అవినీతి జరిగిందని కే.టీ.ఆర్ తో పాటు మరో ఇద్దరిపై అవినీతి నిరోధక శాఖ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ముందుగా కే.టీ.ఆర్.కు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ, ఇప్పుడు కథ మరో మలుపు తిరిగింది. అవినీతి నిరోధక శాఖ విచారణలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు తేల్చి చెప్పడంతో, కే.టీ.ఆర్ అరెస్ట్ తప్పదనే మాట తెర మీదకు వచ్చింది.ఇప్పుడు హై కోర్టు తీర్పు తర్వాత చేయాల్సిన కర్తవ్యం ఏంటి? అనే ప్రశ్నలకు జవాబు తెలుసుకోవాలనే బీ.ఆర్.ఎస్. శ్రేణుల్లోనూ, రాష్ట్ర ప్రజల్లో కూడా ఆసక్తి నెలకొంది.

పైగా గతం లో అధికారం అనుభవించిన వర్గాల్లోనూ చర్చ తీవ్రంగా జరుగుతోంది.అన్ని రాజకీయ పక్షాలు ఏం జరుగుతుందో అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఎత్తులు, పైఎత్తులతో అధికార కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్. తో పాటు బి.జె.పి. రాజకీయ పావులు కదుపుతున్నాయి. ఈ కార్' రేసింగ్ విషయం రాజకీయ వేడి ఎలాంటి మలుపులు తిరగనుందో వెచి చూడాల్సిందే.

డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన - గంగారం ఎంఇఓ

మహబూబాబాద్ జిల్లా/గంగారం/ జనవరి 7(అక్షరం న్యూస్)

గంగారం విద్యా వనరుల కేంద్రం లోడిటిఎష్ గంగారం మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి రమాదేవి కోమట్లగూడెం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల (పిజి) ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది ఈకార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు ముడిగ రామచందర్ ప్రధాన కార్యదర్శి మోకాళ్ళ సమ్మయ్య సోలం నర్సింహారావు చాట్ల నాగేశ్వరరావు కే ఆదిరెడ్డి బి శ్రీ నివాస్ బి సుజాత జి లక్ష్మయ్య వి చంద్రకళ ఇ సంతోష్ పి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

మా గ్రామాన్ని కొత్త మండలంలో విలీనం చేయొద్దు..

గట్లనర్సింగాపూర్ గ్రామస్తుల వేడుకోలు

పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 07(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న కొత్తకొండ మండలంలో తమ గ్రామాన్ని విలీనం చేయవద్దని గట్లనర్సింగాపూర్ గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు గ్రామంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గట్లనర్సింగాపూర్ గ్రామాన్ని నూతనంగా ఏర్పడబోయే కొత్తకొండ మండలంలో విలీనం చేసే ప్రక్రియను అధికారులు మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు తమ గ్రామాన్ని భీమదేవరపల్లి మండలంలోనే కొనసాగించాలని సంతకాల సేకరణ చేసి పంచాయతీ కార్యదర్శి మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు తీర్మానం పంపించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య, సంగ ఐలయ్య, బొల్లంపల్లి రాజు, బొల్లంపల్లి అజయ్, మమత, కనకం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలి..

మైనర్లకు వాహనాల ఇవ్వద్దు..

మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా మాసొ త్సవాల సందర్భంగా వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు కార్తీక్ విద్యాలయంలో రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నిబంధనను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి వాహనదారుడు ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెలిమెంట్, కారు ఇతర ఫోర్ వీలర్ వాహనాల తోలేటప్పుడు సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు, 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలను తోలొద్దని ,మేజర్లు మాత్రమే వాహనాలు తోనాలని లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి, అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని అతివేగంగా వాహనాలు నడపకుండా ఉండాలని ఇది ప్రతి విద్యార్థి వారి తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు వివరించాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రైనీ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మరియు మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది కార్తీక్ విద్యాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల గురించి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఢిల్లీ వరకు వెళ్లడం అభినందనీయం

.... కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి రామగుండంలో 3500 మంది కార్మికులు గత 35, 40 సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులుగా ఎన్టిపిసి లో వివిధ లొకేషన్ లో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇట్టి కార్మికుల విషయంలో స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ కార్మికుల పట్ల ఆలోచన చేస్తూ వారి యొక్క జీవన విధానం పరిశీలన చేసి ఈ యొక్క కార్మికులు చాలు చాలని జీతాలతో ఎన్నో ఏళ్లుగా సతమతమవుతూ జీవనం కొనసాగిస్తూ ఎన్టిపిసి లో పూర్తిస్థాయి భాగస్వాములు అవుతూ పనులు నిర్వహిస్తున్నారు.

ఇట్టి కార్మికులకు గత పాలకులు పది సంవత్సరాలు గడిచిన వీళ్ళ జీతభత్యాలు విషయంలో ఒక జీవోను విడుదల చేసిన పరిస్థితులు లేవు అని ఆలోచన చేసి ఇట్టి కార్మికులకు వెంటనే స్టేట్ జీవో 22ప్రకారం డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ను వెంటనే గెజిట్ చేసి ఇట్టి కార్మికులకు జీవోను విడుదల చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించారు, అంతేకాకుండా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నప్పటికీ వీరిది క్యాటగిరి శీల అనే కొనసాగుతున్నారు అని గ్రహించి వీరికి బి కేటగిరి వేతనం రావాలని చెప్పి రామగుండం డెవలప్మెంట్ పాలసీని తీసుకురావడం, అంతేకాకుండా ఎన్ని సంవత్సరాల నుంచి ఎన్టిపిసిని నమ్ముకొని జీవిస్తూ పనులు కొనసాగిస్తున్న కార్మికులను 60 సంవత్సరాలు పైబడి అని చెప్పి అకారణంగా తొలగించే విషయాన్ని ఆపుదల చేయడం కోసం ఢిల్లీ కార్పొరేట్ లోని డైరెక్టర్ కి ఎన్టీపీసీ రామగుండంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 60 సంవత్సరాలు పైబడినయాలు చెప్పని తొలగించే విషయాన్ని ఆపాలి వారికి 65 సంవత్సరాల వరకు పని చేసుకుని అవకాశం కల్పించాలని కోరుతూ మెమోరం ఇచ్చి చర్చించడం జరిగినది. పై విషయాలను స్పందించి కార్మికుల కష్టాలను గుర్తించి జీవో నెంబర్ 22 వెంటనే విడుదల చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని బి గాటగిరి చేయాలని, రామగుండం ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను 60 సంవత్సరాలు కాకుండా 65 సంవత్సరాల వరకు పనులు కొనసాగించే విధంగా ముందుకొచ్చినటువంటి మన రామగుండం ఎమ్మెల్యే రాజు టాకూర్ మఖాన్సింగ్ కి ఎన్టిపిసి కాంట్రాక్టు కార్మికుల సంఘాల జేఏసీ నాయకులు మనుచు పూర్తిగా అభినందిస్తూ కృతజ్ఞత తెలియజేస్తున్నాం అని నాంసాని శంకర్, చిలుకా శంకర్, బి చందర్,ఇజ్జగిరి భూమయ్య, రాధారపు రాజ మల్లయ్య, టీ శ్రీనివాసు, ఏ శ్రీనివాసు, ఆర్ లక్ష్మణ్, సిహెచ్ సత్యం, డి సత్యం,గణపతి, పి నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్స్

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 07(అక్షరం న్యూస్):

భీమదేవరపల్లి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్ నేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించనున్నట్లు భీమదేవరపల్లి మండల జోన్ కార్యదర్శి పి. సునీల్ తెలిపారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల సబ్ జూనియర్ క్రీడాకారులు ఇందులో పాల్గొనాలన్నారు. అండర్ 16, బరువు 55 కిలోలు, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 12 న హనుమకొండ జిల్లా స్థాయి ఇంటర్ జోనల్ టోర్నమెంట్ లో భీమదేవరపల్లి జోన్ తరపున పాల్గొంటారని తెలిపారు

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)జనవరి 7:

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని కుసుంబాయితండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామన్నగూడెంకు చెందిన మరాటి యాదగిరి (58) అనే వ్యక్తి రఘునాధపల్లి రైల్వే స్టేషన్ సమీపం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందేవాడని, మృతుని భార్య, పిల్లలు ఎవరు లేరని రామన్నగూడెం వాసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని జనగామ జిల్లా ఆస్పత్రి మర్చూరికి తరలించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణా రెడ్డి తెలిపారు.

పలువురిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7 (అక్షరంన్యూస్)

రెవెన్యూ, గృహ, నిర్మాణ, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో బిఎస్ఎన్ఎల్ టెలికామ్ డైరెక్టర్స్ యాస వేంకటేశ్వర్లు ని ఉమ్మినేని కృష్ణ ఎస్ కె హిమం లను మర్యాదపూర్వకంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీను కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు ఉటుకూరి రంజిత్ అనంతరెడ్డి వెంకటేష్ నరేష్ ఉపేందర్ కుమార్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన 600 బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్నఆర్బన్ పోలీసులు.. ఇన్స్పెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా ఎక్ నజీర్ 28 సం,, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ర్రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని, తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

ప్రజా చైతన్యంలో "అక్షరం"దిన పత్రిక కీలకం

-పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-అక్షరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

ప్రజా చైతన్యం చేయడంలో అక్షరం దినపత్రిక తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. పెద్దపల్లి కలెక్టరేట్లోని తన కార్యాలయంలో గురువారం అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రతిబింబించే విధంగా ప్రత్యేక కథనాలు అందిస్తూ అక్షరం దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటుందని ప్రశంసించారు. సమస్యలపై, రాజకీయ అంశాలపై ప్రత్యేక వార్తా కథనాలను అందిస్తూ ఎప్పటికప్పుడు అక్షరం దినపత్రిక కొత్తదనాన్ని పంచుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాలకు, సంక్షేమ పథకాల అమలుకు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా అక్షరం పత్రిక పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్, విలేకరులు నూనె శ్రీనివాస్, ఓడ్నాల అజయ్, వాల్మీకి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాలు నిర్భయంగా వెలికి తీస్తున్న అక్షరం

-స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ

-అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

ప్రారంభమైన అనతి కాలంలోనే నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ అక్షరం దినపత్రిక తన వంతు పాత్ర పోషిస్తుందని పెద్దపల్లి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సర నూతన క్యాలెండర్ ను అదనపు కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే అధికారులకు ప్రోత్సహించే కథనాలు రాయడంలో అక్షరం పత్రిక ముందుంటుందని ఆమె పేర్కొన్నారు. అలాగే అవినీతిపై సమర శంఖం పూరించడం కూడా అక్షరం దినపత్రిక తన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి దొమ్మటి రాజేష్ తో పాటు పాత్రికేయులు నూనె శ్రీనివాస్ ఓడ్నాల అజయ్ వాల్మీకి రమేష్ పాల్గొన్నారు.

గాండ్ల కుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్ జనవరి 07 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్క%శీ% మారుతి ముద్రించిన నూతన సంవత్సర కాలమానిని మంగళవారం రోజున పెద్దపల్లి మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో సీనియర్ నాయకులు ఆవిష్కరించడం జరిగింది ఇందులో నర్మెట శేఖరయ్య లెక్కల శేఖరయ్య మహిళా అధ్యక్షురాలు వెన్నం లక్ష్మీ మహిళా నాయకురాలు గుజ్జేటి భారతి సీనియర్ పాత్రికేయులు జక్కం సత్యనారాయణ వెన్నంపల్లి శ్రీనివాస్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి శరత్ డా. లెక్కల నగేష్ వెన్న %శీ%పల్లి శశిధర్ బొల్లం ఉమా శంకర్ వెన్నంపల్లి మల్లన్న బొల్లం అనిల్ జక్కం మహేష్ లు ఘనంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా గాండ్ల కుల అభివృద్ధి కోసం వృత్తి పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జక్కం మారుతిని పెద్దపల్లి జిల్లా గాండ్ల సంఘం నాయకులు అభినందించారు

సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందాం

-విశ్రాంత డిఇఓ డాక్టర్ ఎస్ విజయ్ కుమార్.

తెలకపల్లి జనవరి 7(అక్షరం న్యూస్)

సేంద్రియ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి జీవ వైవిధ్యాన్ని కాపాడుకుందామని జిల్లా విశ్రాంత విద్యాధికారి డాక్టర్ శివార్చన విజయ్ కుమార్ అన్నారు. సత్యశోధన పాదయాత్రలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చేరుకున్న వారు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మద్యం, మత్తుమందు వాడకాలను నివారించాలని, స్వదేశీ వైద్యాన్ని ఆదరించి, సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి పరచి ప్రకృతి పర్యావరణం జీవ వైవిధ్యాన్ని కాపాడాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్రాంత డిఇఓ ఎస్ విజయ్ కుమార్ ని పాఠశాల ప్రిన్సిపల్స్ కే కార్తీక్ కుమార్ ,బాలు, పాష లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి టి ఏ జిల్లా అధ్యక్షులు సి బచ్చన్న, మండల అధ్యక్షులు కే ఆనంద్, మల్లేష్ బాబు, శివశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు రాజీవ్ మాత్యూ, పాష, స్మిత, సమీనా, భాస్కర్ విద్యార్థులు పాల్గొన్నారు.ఫోటో రైట్ అప్1 విద్యార్థులకు సూచనలు చేస్తున్న విశ్రాంత డిఇఓ2 డీఈవో ను సన్మానిస్తున్న పాఠశాల ప్రిన్సి పల్స్ ఉపాధ్యాయులు.

రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

రుణమాఫీ, బోనస్, రైతు కూలీలకు రూ.6 వేలు, కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోళ్ళు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనతే

కేటీఆర్ మాటలకు చేతలకు పొంతన లేదు కేటీఆర్ విచారణకు హాజరై నిజాయితీ నిరూపించుకో.

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ ధర్నాలు, ఆందోళనలు చేస్తోందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక %= ఖ% గార్డెన్స్ లో మంగళవారం రోజున గౌరవ ఎమ్మెల్యే విజయరమణా రావు గారు పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ...రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ చేస్తున్న ధర్నాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఈ -రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్భాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో గౌరవ హైకోర్టులో క్వాట్ పిటీషన్ వేశారని అన్నారు. గౌరవ హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినూపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భుతగడ్డ సంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్, ఆశ్రాఫ్, సయ్యధ మస్రథ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్, మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్న డా.అయేషా సుల్తానా

ప్రతి రోజు 400 మంది మహిళలకు రెండు బ్యాచ్‌లలో ఉచితంగా ఖుర్ఆన్ విద్యాబోధన

కొత్తగూడెం కు చెందిన డా. అయేషా సుల్తానా కు ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డుతో ఘన సత్కారం



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.07/అక్షరం న్యూస్:

విద్యారంగంలో అసాధారణ కృషిచేస్తున్న విద్యాసంస్థలు మరియు విద్యావేత్తలను గౌరవించడానికి సైయెంట్ ఫౌండేషన్ మరియు లైఫ్‌స్పాన్ సహకారంతో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో హై బిజ్.టివి ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమం హైద్రాబాద్ లోని హైటెక్ సిటీ లోని నోవాటేల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాంతా బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్ వరప్రసాద్ రెడ్డి ,తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్. ఈవి నరసింహా రెడ్డి ,సైయెంట్ గ్రూప్ మరియు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్‌బివిఆర్ మోహన్ రెడ్డి, విశ్వ విద్యా పీఠం వైస్ చైర్మన్ డా.చి.ప్రితిరెడ్డి, లైఫ్‌స్పాన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నరేంద్ర రామ్ నంబుల, భువనగిరి మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్, విజయక్రాంతి మరియు మెట్రో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ చిలపగారి విజయ పాల్గొని విభిన్న అవార్డు గ్రహీతలకు అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా జమాఅతే ఇస్లామీ హింద్ కేంద్ర సభ్యురాలు, అయాత్ ఫౌండేషన్ డైరెక్టర్‌గానే కాకుండా, రేడియన్స్ అసిస్టెంట్ ఎడిటర్ మరియు కొత్తగూడెం మహిళా విభాగం సభ్యులు అయేషా సుల్తానా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అయేషా సుల్తానా మహిళల విద్యాభివృద్ధి ప్రత్యేక కృషి చేస్తున్నారు .ప్రతి రోజు 400 మంది మహిళలకు రెండు బ్యాచ్‌లలో ఉచితంగా ఖుర్ఆన్ విద్యను అందిస్తున్నారు. ఈ- విద్యా ప్లాట్‌ఫారమ్ ద్వారా 300 మంది విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం, ఇంగ్లిష్ బోధన ,ఎస్.ఎస్.సి మరియు ఇంటర్ ఓపెన్ స్కూల్ విద్యకు శిక్షణ అందిస్తున్నారు. పూర్తిగా ఉచితగా విద్యాభివృద్ధికి అయాత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ డైరెక్టర్ డా.అయేషా సుల్తానా కు అసాధారణ ఆలోచనాధారిత నాయకత్వ అవార్డు లభించింది. ఇటీవలే కోల్‌కతా లిటరరీ ఫెస్టివల్‌లో బెస్ట్ పోయెట్ అవార్డును అయేషా సుల్తానా గెలుచుకున్నారు. ఇప్పుడు హైబిజ్.టివి ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డు లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న "అక్షరం" దినపత్రిక

-పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ -అక్షరం దినపత్రిక 2025 క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

ప్రతి అక్షరం ప్రజా సమస్యలపై సంధిస్తూ అక్షరం దినపత్రిక ప్రజలలో చెరగని ముద్ర వేసుకుందని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను మున్సిపల్ కమిషనర్ మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ సరికొత్త వార్త కథనాలతో ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో అక్షరం దినపత్రిక ముందుంటుందన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై వార్త కథనాలు అందిస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల గొంతుకగా మారి తన వంతు పాత్ర సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజా చైతన్యం చేయడంలో అక్షరం దినపత్రిక ఎప్పుడు ముందుంటుంది అన్నారు. నిజాయితీ నిబద్ధతతో పనిచేసే అధికారులు ప్రజాప్రతిద్యుల పై ప్రత్యేక కథనాలు అందిస్తూ ప్రోత్సాహకంగా నిలుస్తుందని మున్సిపల్ కమిషనర్ ప్రశంసించారు.అలాగే అవినీతి అక్రమాలపై సమర శంఖం పోలీసు అక్షరం పత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట శివప్రసాద్, ఏఈ కే సతీష్ కుమార్, అకౌంటెంట్ నాగవేణి, పెద్దపల్లి జిల్లా అక్షరం ప్రతినిధి రాజేష్, విలేకరులు నూనె శ్రీనివాస్, ఓడ్నాల అజయ్, వాల్మీకి రమేష్ పాల్గొన్నారు.

వినూత్న రీతిలో ఆకట్టుకుంటున్న "అక్షరం"

-అధికారుల సేవలను గుర్తిస్తూ ప్రత్యేక కథనాలు

-ఆకర్షణీయంగా అక్షరం క్యాలెండర్

-పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గజ్జి కృష్ణ

-ఏసిపి కార్యాలయంలో అక్షరం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లి ప్రతినిధి జనవరి 7 అక్షరం న్యూస్

రోజురోజుకు వినూత్న రీతిలో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న అక్షరం దిన పత్రిక అందరినీ ఆకట్టుకుంటుందని పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గజ్జి కృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ప్రతిబింబిస్తూనే, మరోవైపు అధికారుల సేవలను గుర్తిస్తూ వారిని కీర్తిస్తూ చక్కని కథనాలు అక్షరం దినపత్రికలో అక్షర రూపం ఇస్తున్నారని ఆయన ప్రశంసించారు. పెద్దపల్లి ఏసిపి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం అక్షరం దినపత్రిక రూపొందించిన 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వచ్చిన తర్వాత మీడియా ప్రభావం తగ్గిన కూడా "అక్షరం"దినపత్రిక తన గుర్తింపును కొనసాగిస్తుందని ఆయన అన్నారు. అక్షర దిన పత్రిక యాజమాన్యం రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆకర్షణీయంగా ఉందని కితాబ్ ఇచ్చారు. నిరంతరం ప్రజా సమస్యలపై తన అక్షరాలతో ప్రజా పక్షంగా పోరాడుతున్న అక్షరం పత్రికను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పెగడ రమేష్ యాదవ్, అక్షరం దినపత్రిక పెద్దపల్లి ప్రతినిధి దొమ్మటి రాజేష్, విలేకరులు చిందం కిరణ్ నూనె శ్రీనివాస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మీసాల ప్రణయ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ మీసాల ప్రణయ్ తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. హైదరాబాద్ లో మంగళవారం జరిగిన తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్, మీసాల ప్రణయ్ ను అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించారు. ప్రణయ్ తెలంగాణలోని వివిధ రంగాలు, వర్గాలలో మానసిక ఆరోగ్యమే లక్ష్యంగా అసోసియేషన్‌తో కలిసి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రణయ్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడం కోసం వెనుకబడిన ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని, అసోసియేషన్ విలువలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అన్నారు

ఆదర్శ పాఠశాల ప్రవేశ అర్హత పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం ...

పెద్దపల్లి జిల్లా /ముత్తారం /జనవరి 7 (అక్షరం న్యూస్):ముత్తారం మండలం లోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశాలకు మరియు 7 నుండి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు, అందరికీ చదువు మనందరి బాధ్యత అనే నినాదంతో ఉచితంగా ఆంగ్ల మాధ్యమ విద్యను బడుగు బలహీన వర్గాల పేద బిడ్డలకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సందర్భంగా మంగళవారం రోజున ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ జనవరి 6 నుండి ఫిబ్రవరి 28 వరకు విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రవేశ అర్హత పరీక్ష ఏప్రిల్ 13న నిర్వహించడం జరుగుతుందని ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా,%బాజ, ఎస్, దీజ% ఇతర వర్గాల వారికి రిజర్వేషన్ల ప్రకారము సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. మొదటగా స్థానిక మండల వాసులకి ప్రాధాన్యమిస్తూ భర్తీ చేయగా ,మిగిలిన కాళీలను స్థానికేతరులకు కేటాయించడం జరుగుతుందన్నారు. సువిశాలమైన వాతావరణం లో ఉన్నత అర్హత,అనుభవము కలిగిన అధ్యాపకులతో పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల విద్యా జ్ఞానాన్ని పెంపొందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే అనేక కార్యక్రమాలతో విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి మార్గ నిర్దేశం చేస్తున్న దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో ఈ సదవకాశాన్ని మండల విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా కోరారు.

మృతుని కుటుంబాన్ని పరమార్శించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం

చొప్పదండి/ కరీంనగర్ ,జనవరి 07 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం లోని చాకుంట గ్రామానికి చెందిన చేల్లోజు రాజు - చేల్లోజు గోవింద చారిల తండ్రి చేల్లోజు మునీశ్వ రయ్య గత నాలుగు రోజుల క్రితం మరణించగా కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మంగళవారం రోజున చేల్లోజు రాజు - చేల్లోజు గోవింద చారి లను పరమార్శించారు. ఈయన వెంట చొప్పదండి మాజీ ఎంపీపీ గుర్రం భూమా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ పురం రాజేశం లు కూడా పరమార్శించారు.

మృతుని కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం

-ఆర్థిక సహాయం అందించిన

-చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి /కరీంనగర్, జనవరి 07 (అక్షరం న్యూస్)

పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొత్తూరి స్వామి కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం చొప్పదండి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఐదువేలు(5,000)రూపాయుల ఆర్థిక సహాయం ను చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అందించారు.ఇట్టి కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్,రాజేందర్ రెడ్డి,గుంటి మల్లయ్య,కడారి శంకర్, మావురపు రాములు,కనుమల్ల రాజశేఖర్,యామతిరుపతి, పాలురి ప్రసాద్, బొడిగె తిరుపతి, అజయ్ బాబు,రాజేందర్,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

గొంతు కోసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 07(అక్షరం న్యూస్):

గొంతు కోసుకుని యువకుడు ఆత్మహత్యయత్నం చేసిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిసిన వివరాల మేరకు గుడికందుల రాము (34) అనే యువకుడు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108 కు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం అతన్ని అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మాట తప్పిన సిఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

చొప్పదండి/ కరీంనగర్,జనవరి 07 (అక్షరం న్యూస్)

మంగళవారం రోజున చొప్పదండిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరిట మాట మార్చి మోసం చేసిందని రోడ్డుపై బైఠాయించి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నిరసన తెలిపారు.ఇప్పటికే ఒక్కో ఎకరానికి రూ. 17,500 బాకీ పడి, ఇప్పుడు సంవత్సరానికి రూ. 12000 మాత్రమే రైతు భరోసా ఇస్తామని మాట తప్పిన రేవంత్ సర్కార్ పై సుంకె రవిశంకర్,రైతులు మండి పడ్డారు.కపట కాంగ్రెస్ పాలనలో రోడ్లపైనే అన్నదాతలువుంటున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో యూరియా కొరత - రైతుల కలత చెందుతున్నారని అన్నారు.చివరకు సవాలక్ష ఆంక్షలతో రైతులు డిక్లరేషన్ ఇవ్వాలని నిబంధన పెట్టారని,రుణమాఫీ, రైతుభరోసా కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూపులుచూస్తున్నారనయూరియా కోసం కాళ్లు లాగుతున్నా తప్పక నిలబడాల్సిన క్యూ లైన్లు వుంటున్నాయని, రైతుభరోసా మీద చర్చ లేదు,రుణమాఫీ మీద సమీక్ష లేదు,సాగునీళ్ల మీద సమీక్ష లేదు,కరెంటు సరఫరా మీద సమీక్ష లేదు,రైతు ఆత్మహత్యల మీద సమీక్ష లేదని సుంకే రవిశంకర్ అన్నారు.ఈరోజు ఐతే 10,000 నేను వచ్చినకా 15,000 వేస్తాను అని జనం సాక్షిగా మాట్లాడిన నువ్వు నేడు మాట తప్పడం రైతులని ప్రజలని ఆశ్చర్యానికి గురి చేస్తుందన్నారు.ఆనాడు నీ పార్టీ ప్రభుత్వం లోకి రావడానికి ఎన్నో మోసపూరితమైన హామీలు ఇచ్చి ప్రజలని మభ్యపెట్టి ఓట్లు వేపించుకొనినేడు రైతులని మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చెయ్యాలన్నారు.నాడు 5000 రూపాయలు బిచ్చం వేస్తున్నావా, నేను అధికారంలోకి వస్తే ఎకరానికి 7500 ఇస్తాను అని మాట్లాడి నేడు 6000 మాత్రమే ఇస్తానుఅని సిగ్గు తప్పి మాట్లాడడం చాలా బాధకరం అని సుంకే అన్నారు.

రైతు రుణమాఫీకి రామ్ రామ్ చెప్పినవ్,2014 ముందు ఆంధ్ర పాలకుల చేతులో రాష్ట్రం ఉన్నపుడు ఎట్ల ఐతే ఎరువుల కొరత ఉండెనో నేడు మళ్ళీ రాష్ట్రంల ఎరువుల కొరత తెప్పించినావ్ సరే రైతు బందు అయినా మాట ప్రకారం చేస్తావేమో అని చివరి వరకు రైతులు నీ మీద నీ మాట నమ్మకం పెట్టుకుంటే నేడు దాన్ని కూడా వమ్ము చేసినవ్ రైతుల ఆగ్రహాన్ని ఎదురుకోవడానికి సిద్దంగా ఉండు రేవంత్ అని విమర్శించారు.నీ ఈ తప్పుడు పరిపాలనని తిప్పికొడతాం.వరంగల్ డిక్లరేషన్ లో ప్రజల సాక్షిగా మాట ఇచ్చి నేడు మాట తప్పడాన్ని ఏం అనాలో కూడా అర్థం కాని పరిస్థితి ఒడ్డెక్కెదాకా ఓడ మల్లనా ఒడ్డెకినాక బోడ మల్లనా అనే సామెత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సరిగ్గా సరిపోతుందన్నారు.ఆనాడు ఏ రైతులని ఐతే ఓట్ల కోసం మోసపూరిత మాటలు చెప్పి నీ వెనక తిప్పుకోని ఓట్లు వేసినా ఈరోజు ఇట్ల మోసం చేసినవో ఆ రైతులే ఊర్లోకి వస్తే ఊరికించుకుంటా కొడుతారని సుంకే రవిశంకర్ విమర్శించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, నాయకులు కొత్తూరు మహేష్, నాయకులు బంధారపు అజయ్ కుమార్, కొత్త గంగారెడ్డి సిపెల్లి గంగయ్య,వెల్మ నాగిరెడ్డి, కొత్తూరు రాజేందర్, వడ్లూరి భూమయ్య,మారం యువరాజ్,పిడుగు తిరుపతి సుద్దాల శ్రీనివాస్, పుష్క మల్ల మధు, సింగిరెడ్డి ప్రవీణ్, మాచర్ల రవీందర్,మహేందర్, సత్తు తిరుపతి,నరసయ్య, మల్లేశం,జిల్లాల నరేష్, నరేష్ రావణ్,ముద్దం కుమార్,పెద్దెల్లి అనిల్,మారం మహేష్,అనిల్, మల్లికార్జున్, స్వామి,కొమురయ్య చంద్రయ్య తిరుపతి,తదితరులు పాల్గొన్నారు

మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు .....

- **అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**
- **మార్కెట్ యార్డ్ వద్ద అవసరమైన భద్రత కల్పించాలి...**
- **మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై,**
- **మిర్చి రాబడులు, ధర హెచ్చు, తగ్గుదల,**
- **మిర్చి యార్డులో సౌకర్యాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్...**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హెూం గార్డ్స్ కేటాయింపు,

మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 -22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్ కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి..... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రాజెక్ట్ పనుల పురోగతి పై ఇర్రిగేషన్, రెవెన్యూ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూములకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు.

ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భీమదేవరపల్లి కమల దళపతి ఎవరో..?

బీజేపీ మండల అధ్యక్ష రేసులో పలువురు నాయకులు

పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 07(అక్షరం న్యూస్):రానున్న పంచాయతీ ఎన్నికల సమయంలో బిజెపి మండల అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందోననే చర్చ ఆ పార్టీలో జోరుగా సాగుతుంది. ఈ నెలాఖరులోగా బిజెపి మండల అధ్యక్షుడిని నియమించాలని జిల్లా అధిష్టానం ఆదేశించిన నేపథ్యంలో అందరి దృష్టి అధ్యక్ష పదవి పైకి మళ్లింది. కాగా బిజెపి మండల అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ కనిపిస్తోంది. ప్రస్తుతానికి పలువురు బిజెపి అభ్యర్థులు రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. బిజెపి హన్మకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రామోజు శ్రీనివాస్, ఊసకోయిల కిషన్, మ్యాకల రాజు, గుండెల్లి సదానందం బరిలో ఉన్నట్లు సమాచారం. వీరంతా బిజెపి పార్టీలో గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతూ అధ్యక్ష పదవిని పరీక్షించుకుంటున్నారు. ప్రధానంగా మాచర్ల కుమారస్వామి, శ్రీ రామోజు శ్రీనివాస్ ల మధ్య పోటీ ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు రానున్న తరుణంలో బిజెపి మండల అధ్యక్ష పదవిపై తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. భీమదేవరపల్లి మండలంలో బిజెపి పార్టీని ఓ స్థాయికి తీసుకువచ్చిన పైడిపల్లి పృథ్వీరాజ్ రెండుసార్లు అధ్యక్ష పదవిని చేపట్టారు. మూడు సంవత్సరాలు కొనసాగే అధ్యక్ష పదవి కి, పార్టీ అధిష్టానం రెండుసార్లు మాత్రమే అవకాశం కల్పించనుంది. కాగా బిజెపి మండల అధ్యక్ష పదవిపై సర్వత్ర చర్చ జరుగుతుంది. పార్టీ అధిష్టానం సూచించిన వ్యక్తికే అధ్యక్ష పదవి కట్టబెడుతున్నప్పటికీ తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. భీమదేవరపల్లి కమల అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందో.. పంచాయతీ ఎన్నికల్లో ఏ విధంగా రానిస్తారో కాస్త వేసి చూడాల్సిందే.

ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా మండలాన్ని పర్యాటకంగా అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు .....

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
- **అడవులు, గుట్టలను వినియోగిస్తూ**
- **ఎకో టూరిజం అభివృద్ధి..**
- **మండలంలోని అడవి, చెరువులే మన**
- **ఆస్తి వాటిని రక్షించాలి..**
- **ఎర్రుపాలెం మండలంలో పర్యటించి**
- **జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఇండియా టూరిజం మ్యాపులో ఎర్రుపాలెం మండలానికి ప్రత్యేక స్థానం కల్పించేలా పర్యాటకంగా మండలాన్ని అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అడవులను ధ్వంసం ేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల ఇక్కడ వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. 6 నెలల్లో అటవీ పార్క్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు.

బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ఇద్రీనమ్మ చెరువు దగ్గర కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తూ, నాగార్జునసాగర్ నుంచి లింక్ చేసి అక్కడ ఎప్పుడూ నీళ్ళు ఉండే విధంగా, కాటేజ్, పార్క్, భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు.

గతంలో త్రాగునీటి సరఫరా పనులు చేసే సమయంలోనే ఐదు ఎకరాలు అధికంగా స్థలం సేకరించామని, ప్రస్తుతం ఆ స్థలం పార్క్ పర్యాటక ప్రాంత అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు. లక్ష్మీపురం నుంచి వచ్చే ప్రజలకు అక్కడ రింగ్ రోడ్డు మాదిరి ఉండేలా చేస్తున్నామని అన్నారు.జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు.

మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిథులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఖమ్మం నగరంలో వారానికి దాదాపు 5 వేల మంది ప్రజలు వెలుగు మట్ల అర్బన్ పార్క్ కు వచ్చి సరదాగా గడుపుతున్నారని అన్నారు. ప్రకృతిని కాపాడటం మన సంస్కృతిలో భాగమని, ప్రకృతితో కలిసి, మెలిసి అభివృద్ధి సాధించాలని అన్నారు.

కార్యక్రమంలో లిచీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ భీమా నాయక్ మాట్లాడుతూ,లి అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు అర్బన్ పార్క్ కార్యాచరణ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ పార్క్ ఉండే విధంగా నిర్వహిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డీవో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి.....

- **రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**
- **ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు**
- **రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,**
- **జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి రూ. 26.30 కోట్ల వ్యయంతో పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవాలు చేసారు.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూలి జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా చేపట్టే పనులను నిర్ణిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు.ఎర్రుపాలెం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మీనవోలు గ్రామంలో 21 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, పేగళ్లపాడు గ్రామంలో 8.80 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మధిర నుండి ఎర్రుపాలేం ఆర్ అండ్ బి రోడ్డు 17/0 కిలోమీటర్ నుండి 21/3 వరకు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో 18 కోట్ల ప్లాన్ నిధులతో నాలుగు వరుసల రహదారి పనులు, ఎర్రుపాలెం గ్రామంలో 30.60 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో 11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు, తెల్లపాలెం వద్ద 9.80 లక్షలతో చేపట్టిన 2 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కండ్రిక గ్రామంలో 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఎస్.టి. ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో నిర్మించిన కండ్రిక గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. బంజర గ్రామంలో 5.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 19.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపనలు చేశారు.

అనంతరం ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణపురం గ్రామంలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెంకటాపురం నుండి గట్ల గౌరారం రోడ్డు అభివృద్ధి పనులకు, సత్యనారాయణ పురం గ్రామంలో 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, నారాయణపురం గ్రామంలో 9.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నారాయణ పురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వెంకటా పురం గ్రామంలో 15.50 లక్షలతో చేపట్టిన మూడు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ రివ్యూ మీటింగ్..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7 (అక్షరంన్యూస్)

వైరా మండల కేంద్రం లో గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం ఏర్పాటు చేశార ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్ మాట్లాడుతూఅన్ని మండల కమిటీల నిర్మాణం, పరిశీలన, పనితీరు,ప్రక్షాళన గురించి చర్చించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ మాట్లాడుతూ ఈ నెల 10 తేదిన రాష్ట్ర కమిటీ జిల్లా సమావేశానికి వస్తున్నారని ఇట్టి సమావేశానికి అందరు హాజరు కావాలని చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న మండల కమిటీలను అసెంబ్లీ కమిటీలుగా మార్చడం జరిగిందని తెలిపారు. వారికి నియామక పత్రాలను అందించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా ఇంచార్జి కోట లోకేష్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మరియు నల్గొండ ఇంచార్జి వరకాల విజయకుమారి, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజు, పోతుల సుదర్శన్, ఖమ్మం జిల్లా టిజిపిఏ సోషల్ మీడియా కన్వీనర్ మాతంగి అనిల్ కుమార్, జిల్లా కమిటీ ట్రెజరర్ దర్శి కిరణ్ ,జిల్లా కార్యదర్శి కొల్లి వర్మ , జిల్లా కమిటీ ఈసీ నెంబర్ తంగిరాల నరసింహారావు ,

వైరా మండల అధ్యక్షులు ఆదూరి బాబు , వైరా మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ప్రసాద్ మధిర మండల అధ్యక్షులు కనకపుడి రాము ,ముదిగొండ మండల అధ్యక్షులు కట్టాకూరు ఉమా రావు , ముదిగొండ గురుకుల పాఠశాల

పేరెంట్స్ కమిటీ చైర్మన్ చప్పిడి వెంకట్రావు, వైరా గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు రాణి , నాగబాబు , రాంబాబు , దానవాయి గూడెం స్కూల్ పేరెంట్స్ కమిటీ సెక్రటరీ పుష్ప , ముదిగొండ స్కూల్ పేరెంట్స్ కమిటీ స్వరాజ్ లక్ష్మి , పంది శ్రీను , పాతకోటి బిక్షం , తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి పంపిణీ

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ, జనవరి 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని 27 గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు శ్రీమతి మట్టా. రాగమయి దయానంద్ విజయకుమార్ చెక్కులను చేశారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్దీవెల కృష్ణయ్య, రాయల రాము,

రామ అప్పారావు, తుమ్మలపల్లి రమేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి, కటిక కిరణ్ కుమార్బండి బాలశౌరి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భూ భారతి లో సమగ్ర భూ సర్వే చేపట్టాలి

- **అనుభవం లో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి ..**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా, జనవరి 7 (అక్షరంన్యూస్)

ఏన్కూరు:- రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానం లో నూతన రెవెన్యూ చట్టం భూ భారతి 2024 లో మొదటి ప్రాధాన్యత సమగ్ర భూ సర్వే కి ఇచ్చి సాగు భూమి అనుభవం లో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.మంగళవారం ఏన్కూరు ప్రజా సంఘాల కార్యాలయం లో జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 1971 రెవెన్యూ చట్టం లో 26 సెక్షన్ అనుభవదారి కాలం భూ భారతి ఆర్వో ఆర్ చట్టం 2024 పునరుద్ధరణ చేసి సాగు లో ఉన్న ప్రతి రైతుకు భూ ఆధార్ కార్డు ఇవ్వాలి అని అన్నారు,2011 లెస్సెడ్ సాగుదారుల చట్టం ప్రకారం కౌలు రైతులకు గ్రామ సభలు ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ సబ్సిడీ, పంట నష్టపరిహారం, బ్యాంకు రుణం, అందించాలి అని అన్నారు, ఖమ్మం జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదని అన్నారు, నాలుగో విడత రుణమాఫీ జాబితా నేటికీ సోసైటి లకు చేరలేదని ఏలాంటి మినహాయింపు లేకుండా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు, చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు డిమాండ్ చేస్తూ 42 రోజు నుంచి నిరవధిక నిరహార దీక్ష లో ఉన్న జగ్జత్ సింగ్ దాలైవాల ప్రాణాలు కాపాడాలి అని అన్నారు, అతని ప్రాణాలకు ముప్పు ఏర్పడింది అని అందుకు కేంద్ర ప్రభుత్వం భాధ్యత వహించాలి అన్నారు, రైతాంగ సమస్యలు ఉద్యమ కార్యాచరణ ప్రణాళిక కోసం బుధవారం ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామం లో జిల్లా రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుంది అని సదస్సులో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ పాల్గొంటారు అని అన్నారు ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు దొంతి బోయిన నాగేశ్వరరావు, నండూరి శ్రీనివాసరావు,నేల్లపట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు డిపో రోడ్ వెడల్పు చేయాలని రాస్తారోకో....

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకంగా మారిన ఖమ్మం బస్సు డిపో రోడ్ ను వెంటనే 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డిపో రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ మయూరి సెంటర్ నుంచి బైపాస్ రోడ్ వరకు డిపో రోడ్ వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో రోడ్ ను వెడల్పు చేయకుండా కాంట్రాక్టర్ ల లాభాలు కోసం డివైడర్ లు కట్టి సమస్యను మరింత పెంచారని ఆరోపించారు. ఇప్పుడు ప్రభుత్వం అయిన వెంటనే రోడ్ వెడల్పు కు పూనుకోవాలి అని డిమాండ్ చేశారు. రోడ్ వెడల్పు లో ఏదైనా కుటుంబం నష్టపోతే తగిన పరిహారం చెల్లించి రోడ్ ను 80 అడుగుల రోడ్ గా వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రోజూ వేలాది వాహనాలు ఈ రోడ్ పై ప్రయాణం చేయడం ఫలితంగా రోడ్ ఇరుకుగా మారి ట్రాఫిక్ జామ్ అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేసామని తెలిపారు. రాబోయే కాలంలో ఖమ్మం మంత్రి జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు చింతల రమేష్, ప్రవీణ్, యర్రా మల్లికార్జున్, జె వెంకన్న బాబు, %జఽ% భద్రం , డి.వీరబాబు, భుక్యా ఉపేంద్ర నాయక్, మచ్చా సూర్యం , పి నాగేశ్వరరావు, %ఖాఽ% హుస్సేన్, పి వాసు , అంబటిపూడి సుధాకర్, మల్లికార్జున్ రెడ్డి , గుమ్మడి బిక్షం, బాబు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూలీల వేతనాలు పెంపు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

తల్లాడ మండల కేంద్రంలో పనిచేస్తున్న పత్తి మిర్చి కార్మికుల వేతనాలు గతంలో ఇస్తున్న వేతనాల కంటే 11% పెంచుకోవడం జరిగింది ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు టియుసిఐ జిల్లా కార్యవర్గసభ్యులు షేక్ లాల్మియా తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో పత్తి వ్యాపార యాజమాన్య ప్రతినిధులు మరియు హమాలీ సంఘం ప్రతినిధులకు మధ్య వేతనాల పైన జరిగిన చర్చల్లో 11 శాతానికి ఇరువర్గాల ప్రతినిధులు అంగీకరించడం జరిగిందని ఈ వేతన ఒప్పందం రానున్న రెండు సంవత్సరాల వరకు ఉంటుందని పెరిగిన వేతనాలను ఈరోజు నుంచి అమల్లో ఉంటాయని వారు తెలిపారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు చట్టాలు లేకపోవడం వల్ల కార్మిక వర్గాలు యాజమాన్యాలు దయాదాక్షినాలతో వేతనాలు పెంచుకోవాల్సిన పరిస్థితి వచ్చింది కార్మిక వర్గం ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు మాత్రం చట్టసభల్లో కార్మిక వర్గాల గురించి ఆలోచించే పరిస్థితి లేకుండా పోయిందని వారు అన్నారు. వేతనాలు పెంపు కొరకు యాజమాన్యాలతో పోరాడి సాధించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు అన్నారు. కార్మిక వర్గానికి చట్టబద్ధమైన హక్కులు ఉంటే వారు వేతనాలు న్యాయబద్ధంగాపెంచుకునే వారని వారన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న సుమారు 44 కోట్ల మంది కార్మిక వర్గానికి చట్టబద్ధమైన హక్కులు చట్టాలు ఏర్పాటు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. హమాలి కూలిరెట్లఒప్పందాల చర్చల్లో వ్యాపార ప్రతినిధులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి దగ్గుల ప్రభాకర్ రెడ్డిమైలారపు కృష్ణారావు తోట మురళి కోడూరు నాగేశ్వరావు నంబూరి నరేష్ తోట శ్రీను కటిక వెంకటేశ్వరరావు చాపల నరసింహారావు నరసింహారావు హమాలి ప్రతినిధులు పటాన్ నాగుల మీరా గార్లపాటి నాగేశ్వరావు నల్గొండ వెంకన్న దుగ్గిదేవరాఘవరావు చాపల రామకృష్ణ దాసరి కృష్ణారావు కృష్ణయ్య రాఘవరావు రంగయ్య వెంకటేశ్వరరెడ్డి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఎంపీ మానవత్వం..

- పేదల..పెద్దాస్పత్రిలో ఫ్రీజర్ల ఏర్పాటుకు రూ.8లక్షలు మంజూరు చేసిన... రామసహాయం రఘురాం రెడ్డి
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి మార్చురీలో శీతల శవ పేటికలు (ఫ్రీజర్ల) ఏర్పాటుకు ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి రూ.8 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆ వివరాలు..గతేడాది అక్టోబర్ 22వ తేదీన ఖమ్మం ఎంపీ పెద్దాస్పత్రిని సందర్శించిన సందర్భంలో ఫ్రీజర్ల కొరత ఉందని సూపరింటెండెంట్ ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఆయన స్పందించి.. ఫ్రీజర్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ క్రమంలో ఆరు ఫ్రీజర్ల కొనుగోలుకు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.8 లక్షలను కేటాయించారు. సత్వరమే సమకూర్చాలని తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్, అధికారులు, వైద్య సిబ్బంది ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

తల్లాడ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఇంటింటికి తిరిగి పంపిణీ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్...

మహిళలను అగౌరపరిచే వ్యాఖ్యలు చేసే బీజేపీ నాయకులను తరిమికొట్టాలి..

మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి తల్లాడ, 7 (అక్షరంన్యూస్)

మహిళలను అగౌరపరిచే విధంగా వ్యాఖ్యలు చేసే బీజేపీ నాయకులను తరిమికొట్టాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి అన్నారు. ప్రియాంక గాంధీ పై బీజేపపీ మాజీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మంగళవారం తల్లాడ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మాజీ ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థి రమేష్ బిదూరి ప్రియాంక గాంధీ వాద్రపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మహిళలంటే గౌరవం లేని బీజేపీ నాయకులను తరిమికొట్టాలని చెప్పారు. ఎన్నికల్లో తనను గెలిపిస్తే రోడ్లన్నీ ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా వేయిస్తాను అనడం బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందని అన్నారు. బేటి బచావో, బేటి బడావో అని నీతులు చెప్పేబిజెపి నాయకులు చేసేవి నీచపు పనులని ఎమ్మెల్యే మండిపడ్డారు. కుల, మతాల మధ్య చిచ్చు రేపే బీజేపీ నాయకులను ఎందుకు గెలిపించాలని, బీజేపీ ప్రభుత్వాన్ని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కుల, మతాల గురించి తప్ప ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడరని విమర్శించారు.రమేష్ బిదూరి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. సత్తుపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఏనాడైనా రైతులను ఆదుకున్న సందర్భం ఉందా అని 2020 సంవత్సరంలో తల్లాడ సొసైటీలో 743 రూపేకార్డుల ద్వారా రైతులను మోసం చేసింది అప్పటి ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులకు సంకెళ్లు వేసిన ఘటన ప్రజలు మర్చి పోలేదన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా రైతులను మోసం చేసి ఈనాడు ధర్నాలు చేయటం సిగ్గుచేటని, ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరస్కరించిన నాయకులకు బుద్ధి రాలేదని అన్నారు. ముందుగా తల్లాడ మండలంలో మంజూరైన రూ.35 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఎస్సై కొండలరావు, కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతి రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రాయల రాము, కలకూడిమా సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్లు దుండేటి వీరారెడ్డి, దీవెల కృష్ణయ్య , జక్కంపూడి కిషోర్,అనుమోలు బుద్ధిసాగర్, వెంకటేశ్వరరావు, కటిక కిరణ్ కుమార్, తుమ్మలపల్లి రమేష్,బొడ్డు వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ చౌదరి, ఏర్రి నరసింహారావు, మకార ప్రసాద్, మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మల్లికార్జున రావు, తాళ్ల జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, కృష్ణయ్య, వేంశెట్టి నాగన్న,గొడుగునూరి లచ్చిరెడ్డి, దశరథ్ నాయక్, పగడాల లచ్చిరెడ్డి, ఎర్రి కృష్ణారావు, ఉపాధ్యక్షుడు వారాల అజయ్,బండి బాలశౌరి,ఎక్కిరాల నాగేశ్వరరావు, ఎస్కే జమాల్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి...

- గురుకులాల సంక్షేమ హాస్టల్ను ప్రక్షాళన చేయండి..
- ఇంకెంతకాలం ఈ పురుగులు అన్నం..
- ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో
- డిఆర్ఓ కి వినతి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : సంక్షేమ గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ గురుకులాలు విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా మారుతున్న ప్రభుత్వం గురుకుల సంక్షేమ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం తగదు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఆర్ వో కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ. మధిర కిష్టాపురం సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి యం.సాయి వర్ధన్ మృతి చెందాడు విద్యార్థి మరణం అనేక అనుమానాలకు తావిస్తుంది అన్నారు. గురుకులాలను హాస్టల్స్ ను ప్రక్షాళన చేయాలనీ అన్నారు . ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గురుకులాలు సంక్షోభంలో కురుకుపోయాయని ఆయన విమర్శించారు. సంక్షేమం గురుకులాల్ని సమీక్షించడంలో ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో తరచూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణం అన్నారు. విద్యార్థి మరణించడంలో అనేక కోణాలు దాగి ఉన్నాయని వాటిని వెంటనే బట్టు బయలు చేసి విద్యార్థి చనిపోవడానికి కారణాలపై దృష్టి సారించి విద్యార్థి మృతి కారుకులైన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి కోరుతుంది. విద్యార్థి చనిపోయిన రోజు ఖమ్మం ఆర్డిఓ మరియు సోషల్ వెల్ఫేర్ ఆర్ సి ఓ ఇద్దరు ప్రిన్సిపాల్ ని వార్డెన్ ని సస్పెండ్ చేశామని తాత్కాలిక జీవ చూపించి విద్యార్థి తల్లిదండ్రులను విద్యార్థి సంఘ నాయకులను తప్పిదావ పట్టించారన్నారు తక్షణమే ప్రిన్సిపల్ వార్డెన్ సస్పెండ్ చేయాలన్నారు. పాఠశాలలు,సంక్షేమ గురుకులాలు మధ్యాహ్న భోజనం లోనాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురై కొంతమంది విద్యార్థులు మరణిస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదన్నారు. ఇంకెంతకాలం పురుగులను నీలచారుఅంటూ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగుల మేర ,శివ నాయక్ ,గౌతమ్, జిల్లా నాయకులు రవి గణేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

నియోజక వర్గ అభివృద్ధి సంక్షేమంలో రాజీపడను ....

- నియోజకవర్గానికి 4500 ఇల్లు మంజూరు తీసుకొస్తా...

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి 07(అక్షరంన్యూస్):మండల పరిధిలోని అమరారం గ్రామ పంచాయతీలో మంగళవారం జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమరారం గ్రామస్థులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు తిలకం దిద్ది, హారతులు పట్టి, పూలు చల్లుతూ భారీ జన సందోహంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో రూ 20 లక్షల వెచ్చించి నిర్మించిన సిసి రోడ్ల ను ప్రారంభించారు. అనంతరం అమరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై రివ్యూ చేపట్టారు. శాఖల వారీగా తమ పనుల పురోగతిని వివరించిన అధికారులు, పెండింగ్ పనులను, ఆయా పనుల జాప్యానికి గల కారణాలను వివరించారు. ప్రధానంగా కొత్తూరు గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, గ్రామంలో రెండు వాటర్ ట్యాంకులు ఉన్నప్పటికీ శుభ్రం చేయడం లేదని, గేట్ వాల్ ల నిర్మాణం జరగలేదని, ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బాధ్యతాయుతంగా పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో లబ్ధిదారులు మధ్యవర్తులను దళారులను ఆశ్రయించవద్దన్నారు. ఎవరైనా పథకాల పేరు చెప్పి డబ్బులు అడిగితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గానికి ఫస్ట్ ఫేజ్ లో 3500 ఇల్లు మంజూరు వస్తున్నాయని, ఇవి కాక, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో అదనంగా మరో 1000 ఇల్లు మంజూరు కు ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యే పాయం తెలిపారు. ఇప్పటికే మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మహిళ సర్వే 90% పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇల్లు మంజూరు చేస్తామని, ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇల్లు దెబ్బతిన్న వారికి మొదటి ప్రాధాన్యతలో ఇల్లు కేటాయిస్తామన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ళను ప్రారంభించినట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తూ, త్వరలోనే సన్న బియ్యం పంపిణీ కూడా సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 56000 ఉద్యోగాలు కల్పించింది అని, అందులో భాగంగా ఉద్యోగాలు పొంది, ఈ మండలానికి వచ్చిన ఇద్దరు అధికారులను ఉదహరిస్తూ చూపించారు. నిరుద్యోగ యువతకు, పోటీ పరీక్షలు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక భృతిని కల్పిస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, క్షేమం తనకు రెండు కళ్ళు అన్నారు. నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధి లో రాజీ పడబోనన్నారు. కానీ బీ ఆర్ ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు చేయడం చేతకాలేదని, ఇప్పుడు దిక్కుమాలిన మాటలు మాట్లాడుతూ, అధికారం లేక పిచ్చెక్కి లడాయి సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి వారిని ప్రజలు చీదరించుకున్నారని, వారిని పట్టించుకోవసరం లేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు పట్టం కట్టి, అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, పినపాక మండల ప్రత్యేక అధికారి బీ తాతారావు, పంచాయతీరాజ్ డిఇ సత్యనారాయణ, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎం పీ ఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ కొమరం నాగయ్య, ఐకెపి ఎపిఎం జ్యోతి, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మందికి సకాలంలో వైద్యం అందుతోందని, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందిస్తున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. మైలార్ దేవ్ పల్లి కి చెందిన జి.శ్రీకాంత్కు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడంతో ఆ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, అనిల్, ప్రవీణ్ , విక్రమ్ , తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది : బొక్క బాల్ రెడ్డి

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్: కాంగ్రెస్ ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి మండిపడ్డారు. బిజెపి కార్యాలయం నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడిని ఆయన ఖండించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని అన్నారు. మజ్లీస్ పార్టీ ఫేక్ హడావిడిపై తాము నిరసన తెలిపితే తమను అరెస్టు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని అయిన పోలీసులకు పట్టడం లేదని అన్నారు. ఇది పోలీసు వ్యవస్థకు మాయని మచ్చ అని మళ్ళి పడ్డారు. టీపీసీసీ అధ్యక్షుని మాటలకు ప్రేరేపితమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కుట్రకు ఆజ్యం పోశారని అన్నారు. వెంటనే పోలీసులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

జ్యోతి నగర్ ఎన్ టి పి సి జనవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమతులైన సందర్భంగా మంగళవారం రాత్రి పెద్దపల్లి నుండి గోదావరిఖని చౌరస్తా వరకు భారీ ర్యాలీని నిర్వహించి రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డి తిరుపతిపది మంది డైరెక్టర్లతో కలిసి గజమాలతో శాలువాతో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సన్మాన కార్యక్రమం నిర్వహించారుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నిటికీ ఎకరాకు 12000 చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని కింద సహాయం చేయాలని ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిన మన అందరి ప్రియతమా ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రివర్యులు శ్రీధర్ బాబు , ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను గుర్తించి నందుకు ధన్యవాదాలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రజలకు చేస్తున్నటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అదే మాదిరిగా రైతు రుణమాఫీ భారీ ఎత్తున బాధ్యతలు తీసుకున్న కార్యక్రమం కూడా ఉందని ఘనంగా ఉత్సాహంగా అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మాజీ మునిసిపల్ చైర్మన్: కుడుముల సత్యనారాయణ

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 7/అక్షరంన్యూస్:కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సం క్షేమ ప్రభుత్వమని రైతు సంక్షేమమే ప్రభు త్వ లక్ష్యమనిఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ అన్నా రు మంగళవారంఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలే కరుల సమావేశాన్ని నిర్వహించారుఈ సం దర్భంగామాట్లాడుతూ గత10 సంవత్సరా ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు బిఆర్ఎ స్ పాలనలో రైతులకు ఎంతో అన్యాయం జరిగిందని రైతులకు రెండు లక్షల రుణమా ఫీ చేసిన ఘనతకాంగ్రెస్ ప్రభుత్వానిదేని తె లిపారుగత బిఆర్ఎస్ పాలనలో విడతల వారీగా చేసినలక్ష రూపాయల రుణమాఫీ రైతులకువడ్డీకే సరిపోలేదని రైతులను కే వలం బ్యాంకులచుట్టు తిప్పారని ఆరోపిం చారుకాంగ్రెస్ ప్రభుత్వంఅంటేనే రైతుల సం క్షేమంకోసం పాటుపడుతుందన్నారు సన్న రకం ధాన్యానికి బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభు త్వం కాంగ్రెస్ అని అన్నారుకాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు స్త్రీల కుఉచిత బస్ సౌకర్యం200 యూనిట్ వర కు ఉచిత కరెంట్ రైతులకు రైతు భరోసా 1 200 రూపాయలు ఇస్తుందని రైతు కూలీల కు భూములు లేని రైతులకు కూడా 1200 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుం దని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వంసాగు చే యని భూములకు రాళ్లురప్పలకి భూస్వా ములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకురైతు బంధు ఇచ్చి ప్రజల సొమ్మును దుర్వినియో గం చేసారని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్ మాజీ జడ్పీ టీసీలు సామెల్ ఉషగౌడ్ ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం మాజీ సొసైటీ చై ర్మన్ బొండ్ల సాయిలుసొసైటీ డైరెక్టర్ సుఖేం దర్ రెడ్డి డైరెక్టర్ నాగంగోపికృష్ణ మాజీ ఎం పీటీసీ షేకావత్ అలీ మండలమైనార్టీ అధ్య క్షుడుసయ్యద్ గఫార్ కాంగ్రెస్ పార్టీపట్టణఉ పాధ్యక్షుడు ఇంతియాజ్ నాయకులువిద్యా సాగర్ తిరుపతిసంజీవ్ రెడ్డి మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ ముజీబుద్దీన్ మాజీ కోఆప్ష న్ మెంబర్ రఫీక్ తదితరులుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ఎఫ్ఎల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను నోడల్ అధికారులుగా నియ మించాలి

పిఎస్ హెచ్ ఎంఎ జిల్లా అధ్యక్షుడు ఇందూ రి రమేష్ కుమార్ గౌడ్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 7/అక్షరంన్యూస్:ఎల్ఎఫ్ఎల్ మరియు ప్రాథ మిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్ర భుత్వం గెజిటెడ్ హోదా కల్పిస్తూ మండల నోడల్ అధికారులుగా నియమించాలనిపి ఎస్ హెచ్ ఎంఎ జిల్లా అధ్యక్షుడు ఇందూరి రమేష్ కుమార్ గౌడ్ కోరారు మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యావనరుల కేం ద్రంలో డిఇఓ రాజను కలిసి వినతి పత్రం అందజేశారుఈసందర్భంగాఆయన మాట్లా డుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయు ల యొక్క జీతభత్యాల పేసెంటర్ ను ఏ ర్పాటు చేసి డిడిఓ అధికారాలను అప్పగిం చాలన్నారు కాంప్లెక్స్ హెచ్ఎం నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షణ బాధ్యతలను సీ నియర్ ఎల్ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల కు అప్పగించాలన్నారుప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తూ పిఎస్ హెచ్ఎంలు కేవలం బోదనేతర విధులు ని ర్వహించే విధంగా చూసి నిర్దిష్ట జాబ్ కార్డు లను ఇవ్వాలని డిమాండ్ చేశారుఈ కార్య క్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి రాజేష్ లక్ష్మి శ్రీహరి నాంపల్లి తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైరాలో టీ యుడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా మహాసభలు...

- **జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సానుకూల పరిస్థితులు..**
- **ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా,జనవరి 7 (అక్షరంన్యూస్)

ఫిబ్రవరి నెలలో టియుడబ్ల్యూజేఐజేయు ఖమ్మం జిల్లా మహాసభలు వైరాలో నిర్వహించేందుకు ఆ సంఘం జిల్లా కమిటీ నిర్ణయించింది. ఈ సందర్భంగా మంగళవారం వైరాలో జరిగిన సన్నాహక సమావేశానికి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి ఏపూరి రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కారం చేసేందుకు పరిస్థితులు సానుకూలంగా ఉన్నాయని టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు.

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు హెల్త్ కార్డు ,ఇండ్ల స్థలాలు ,అక్రిడిటేషన్ కార్డులు వంటి సమస్యలు పరిష్కారం కోసం తమ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ తో కలిసి ముఖ్యమంత్రితో, ఇతర మంత్రులతోను మాట్లాడామని అన్నారు. హెల్త్ కార్డుల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను కలిసి మాట్లాడినట్లు తెలిపారు ఉద్యోగులకు ఇచ్చిన విధంగానే కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు . ఇక అక్రిడిటేషన్ కార్డుల జారీకి సంబంధించి మీడియా అకాడమీ చైర్మన్ నేతృత్వంలో కొత్త ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన పేర్కొన్నారు . గత ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల గురించి చెబితే వింటుందని , సమస్యల పరిష్కారానికి కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో సహా కొంతమంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారని ,వారందరికీ ఐజ యు రాష్ట్ర కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల కొన్ని హౌస్ బిల్డింగ్ సొసైటీల కు కేటాయించిన స్థలాలు కూడా పంపిణీ కాకుండా ఆగాయి అన్న విషయాన్ని ఆయన తెలియజేశారు. అయితే ఇతర జిల్లాల్లో ఏ విధంగా ఇళ్లస్థలాలు కేటాయిస్తున్నారో ఖమ్మం జిల్లాలో కూడా అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ఐజేయు మహాసభలు వైరాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు వైరా జర్నలిస్టులు ముందుకు రావడం పట్ల ఆయన వారికి ధన్యవాదాలు ,శుభాకాంక్షలు తెలియజేశారు. మహాసభల నిర్వహణకు ఏ విధంగా కార్యాచరణ తయారు చేసుకోవాలి, ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనే అంశాలను ఆయన వైరా జర్నలిస్టులకు వివరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైరాలో జిల్లా మహాసభల నిర్వహణకు జిల్లా కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం సభ నిర్వహణకు కార్యచరణ రూపొందించుకొని సభ విజయవంతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మొహిద్దిన్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు ఉద్యమ నాయకులు ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

రామ్ నారాయణ నిర్దేశకత్వంలో ఖమ్మంలో రాష్ట్ర మహాసభలు విజయవంతంగా జరిగాయని జిల్లా మహాసభలు కూడా ఆయననిర్దేశకత్వంలో విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, ఎం . బాబురావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు ఎక్కిరాల శ్రీనివాసరావు ప్రసంగించగా, ఖమ్మం నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు ఏలూరు వేణుగోపాల్, జనార్ధనా చారి, కళ్యాణ్, వైరా జర్నలిస్టులు సూతకాని శ్రీకాంత్, గద్వాల రవీందర్ ఎస్ కే అతావుల్లా, హరిబాబు, లక్ష్మణాచారి, సామినేని శ్రీనివాసరావు, మురళి, ప్రశాంత్, ఎం శ్రీనివాసరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశ అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు తీసుకొని తొలిసారిగా వైరా వచ్చిన రామ్ నారాయణను వైరా డివిజన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు అదేవిధంగా జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ను సత్కరించారు.

అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 మండలలా స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయండి... శీలం నర్సిరెడ్డి

వైరా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మంగళవారం వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ క్యాంపు కార్యాలయం నందు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోవు పది మండలాల స్థాయి క్రీడా పోటీల్లో వైరా నియోజకవర్గ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శీలం నర్సిరెడ్డి కోరారు. బోనకల్ మండలం ఆలపాడు గ్రామంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కబడ్డీ ఈనెల 11వ తారీకు నుండి 15వ తారీకు నుండి వరకు కొనసాగుతాయి కావున వైరా నియోజకవర్గ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మరియు క్లస్టర్ ఇంచార్జ్ కందుల పాపారావు వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని దలుచుకున్నవారు ఈ క్రింది కమిటీ వారికి సమాచారం ఇచ్చి మీ యొక్క టీములు యొక్క వివరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాము కందుల పాపారావు 9701264473 షేక్ వద్దందు9182656457 బుంగ నరేష్ 8897007220 వేల్పుల రమేష్9502055928

సామాజిక శ్రేయసుకు అక్షరం దినపత్రిక సేవలు మరువలేనివి

నిరంతరం ప్రజల సమస్యలపై అలుపెరుగని ఘనంగా అక్షరం దినపత్రిక

క్యాలెండర్ ఆవిష్కరణలో బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ లు

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్:

ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వానికి తెలియజేస్తూ ఓ వారధిలా అక్షరం తెలుగు దినపత్రిక నిలుస్తుందని మణికొండ మునిసిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. బుధవారం అక్షరం దినపత్రిక క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షరం తెలుగు దినపత్రిక నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వానికి వివరిస్తూ అనేక సమస్యలకు పరిష్కారం చూపిందని అన్నారు. నిబద్ధతతో కూడిన వార్తలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల మననలను పొందిందని గుర్తు చేశారు. అలాంటి పత్రిక మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సుమ నళిని, గుట్టమీది నరేందర్, సంఘం శ్రీకాంత్, అందె లక్ష్మీణ్ రావు, ఆరిఫ్, శ్రీధర్, గోరికంటి విఠల్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి, తిరుపతి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అక్షరం దినపత్రిక క్యాలెండర్ను ఆవిష్కరించిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్...

సమాజంలో తప్పొప్పులను ఎంచుతూ అక్షరం తెలుగు దినపత్రిక ముందుకు సాగుతుందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. మంగళవారం అక్షరం తెలుగు దినపత్రిక 2025 క్యాలెండర్ను కార్పొరేటర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలకు విలువైన వార్త సమాచారాన్ని అక్షరం దినపత్రిక అందిస్తుందని అన్నారు. తాను ప్రతిరోజు అక్షరం పత్రికను చదువుతానని ఎన్నో సామాజిక అంశాలను సున్నితంగా వివరిస్తూ పత్రిక ముందుకు సాగుతుందని అన్నారు. సమాజ శ్రేయస్సులో అక్షరం దినపత్రిక చొరవ మరువలేనిదని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో అక్షరం దినపత్రిక ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చందు ' క్లిక్ కి జాతీయ బహుమతి...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సొలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుకి కన్సొలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు,

నీటి సమస్యకు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని : సీతారాం ధూళిపాల

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ జనవరి 07/ అక్షరం న్యూస్:

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జలమండలి డిఈ, ఏఈలను బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల కోరారు. ఈ మేరకు అధికారులను పార్టీ శ్రేణులతో కలిసి కలిశారు. స్థానికంగా హుడా కాలనీ లాలమ్మ గార్డెన్ కూడలి, అంజలి గార్డెన్లో వద్ద రహదారుల నిర్వాహణ, కాండీట్ సుందర్ గార్డెన్ లీకేజీలను సరిచేయాలని అధికారులకు వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. జలమండలి విభాగం ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ చొరవతో పనిచేస్తుందని వివరించారు. అందుకే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో సమస్యలను తెలుసుకొని అధికారులకు వివరించి పరిష్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూపా రెడ్డి, లక్ష్మణరావు, గుట్టమీద నరేందర్, గౌరి కంటి విఠల్, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, కిరణ్, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, బొడ్డు శ్రీధర్, విజయలక్ష్మి, సుమ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫ్రూట్స్ బ్రెడ్స్ పంపిణీ...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ కంటి హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకున్న 25 మంది పేషెంట్స్ కు ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ పంపిణీ చేశారు. అనంతరం జన్మదిన కేకును పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ కాపా మురళి కృష్ణ తో కలిసి కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉండ్రు వరలక్ష్మీ, గంగవరపు కిషన్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ కె. గోపి చిన్నా నాగేశ్వరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ జనవరి 7 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ బాలయ్య వసుంధర దేవి దంపతుల సహకారంతో వైరా మండలం సోమవారం గ్రామంలో ఎస్సీ కాలనీలోని 20 మంది నిరుపేద వృద్ధులకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేశారు వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి మాట్లాడుతూ గతంలో కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టిందని నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం అందించటం సంతోషంగా ఉందని ఆమె అన్నారు వైరా లయన్స్ క్లబ్ నిరుపేద లను ఆదుకుంటూ సేవలు అందిస్తుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609